నవతెలంగాణ
1
ఆదిలాబాద్
ఆదివారం | మార్చి 09, 2025 | www.navatelangana.com

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-మంచిర్యాల



మహిళలు అన్ని రంగాల్లో రాణించి సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలని అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ కార్యాలయంలో మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సందర్భంగా చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ అమ్మగా ఈ సృష్టికి మూలమై, మానవుడి మనుగడకు అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళల ను సన్మానించారు. కార్యక్రమలో అంజనీ పుత్ర సంస్థ డైరెక్టర్‌లు పిల్లి రవి మహిళలు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఎస్ఐ ఉద్యోగం

నవతెలంగాణ-నస్పూర్



తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఎస్ఐ ఉద్యోగం సాధించానని శ్రీరాంపూర్ ఎస్ఐ లక్ష్మీప్రసన్న అన్నారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ ఆమెను పలకరించగా గోదావరిఖనికి చెందిన మంచికట్ల మంజుల, విఠల్ దంపతుల పెద్ద కుమార్తె లక్ష్మిప్రసన్న మెకానికల్ ఇంజనీర్ చదివింది. తండ్రి మొబైల్ షాప్ నడిపిస్తుండగా, తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పని చేస్తుంది. ఇంజనీరింగ్ అవడంతోనే తల్లితండ్రుల కోరిక మేరకు గ్రూప్-4, ఎస్ఐ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారు. మొదటి ప్రయత్నంలోనే ఒకే సారి రెండు ఉద్యోగాలను సాధించారు. కాని ఎస్ఐ (2019) ఉద్యోగాన్ని ఎంచుకొని ప్రస్తుతం శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ గా పని చేస్తున్నారు. అనంతరం వివాహం చేసుకున్నారు. తన భర్త శ్రవణ్ కుమార్ ఎస్‌బీఐలో విధులు నిర్వహిస్తున్నాడు. గ్రూప్-1 ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

సొంతగూడుకు మోక్షమెప్పుడో..?

- లబ్ధిదారుల ఎంపికలో జాప్యంతో అయోమయం
- ఇంకా పూర్తికాని రీవెరిఫికేషన్ ప్రక్రియ
- ఎవరిని ఎంపిక చేస్తారోనని లబ్ధిదారుల్లో ఆందోళన
- మోడల్ హౌస్‌ల నిర్మాణాల్లోనూ అలసత్వం

పేదోడి సొంతింటి కల నెరవేరడంలో ఆలస్యమవుతోంది. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో జాప్యం కారణంగా లబ్ధిదారుల్లో అయోమయం నెలకొంది. ఇండ్ల కోసం ఎవరిని అర్హులుగా ఎంపిక చేస్తారో.. ఎవరికి కేటాయిస్తారో తెలియక లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే గ్రామాల వారీగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించగా.. తొలి విడతలో ఎవరిని ఎంపిక చేస్తారోనని సర్వత్రా ఉత్కంఠకు దారితీస్తోంది. ఇప్పటికే పూర్తికావాల్సిన లబ్ధిదారుల రీవెరిఫికేషన్ ప్రక్రియలో జాప్యం జరుగుతుండటం కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క తొలి విడతలో ఎంపికైన 17 గ్రామాల్లో ప్రస్తుతం మార్కౌట్ పనులు జరుగుతుండగా.. మిగితా పల్లెల్లో ఎప్పటిలోగా ఎంపిక చేస్తారోనని జనం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. మోడల్ హౌస్ ఇండ్ల నిర్మాణాల్లోనూ ఆలస్యం కనిపిస్తుండటం విమర్శలకు తావిస్తోంది.

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం పేదలకు సొంతగూడు నిర్మించాలని నిర్ణయించింది. ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఈ ఏడాది జనవరి 26న శ్రీకారం చుట్టింది. తొలి విడతలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసిన అధికార యంత్రాంగం వాటిలో అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల మంజూరుపత్రాలను అందించింది. ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించగా.. ఎస్సీ,ఎస్టీలకు రూ.6లక్షలు వెచ్చించనుంది. ఇండ్లు ఒకే నమూనాలో నిర్మించుకొనేలా ప్రభుత్వం మండల కేంద్రాల్లో ఇందిరమ్మ మోడల్ హౌస్‌లను నిర్మిస్తోంది. ఇందులో భాగంగా కొన్ని మండల కేంద్రాల్లో స్థలాలు లభించడం సమస్యగా మారుతుండగా.. స్థలం ఉన్న వాటిలో గృహనిర్మాణశాఖ నిర్మాణాలను ప్రారంభించింది. వీటిని నెలన్నర రోజుల్లో పూర్తిచేయాల్సి ఉండగా ఇప్పుడిప్పుడే పనులు మొదలు కావడంలో గడువులోపు పూర్తికావడం అనుమానంగా మారుతోంది.



సిరికొండలో మోడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ చేసిన అధికారులు (ఫైల్)

ఎంపికపైనే అందరి చూపు

తొలి విడత లబ్ధిదారుల ఎంపిక మినహాయిస్తే రెండో విడతలో ఎంపికపైనే అందరి చూపు కేంద్రీకృతమవుతోంది. గ్రామాల వారీగా ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక జరగగా.. ఒక్కో గ్రామంలో 200 నుంచి 300మంది వరకు అర్హులను ఎంపిక చేశారు. తాజాగా ఇందులో వడపోతను ప్రారంభించారు. మండల అధికారులు గ్రామాల వారీగా తొలి విడతలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. కనుక మొదటి ప్రాధాన్యక్రమంలో ఎంపిక చేసేందుకు రీవెరిఫికేషన్ ప్రక్రియ చేపడుతున్నారు. ఈ ప్రక్రియ ప్రారంభమై ఇప్పటికే నెలరోజులు గడిచిపోయినా ఓ కొలిక్కిరావడం లేదు. ఇప్పుడొస్తాయి..అప్పుడొస్తాయి అంటూ గ్రామస్తులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అధికారులను అడిగినా సరైన సమాధానం చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క నియోజకవర్గానికి 3500చొప్పున మాత్రమే ఇండ్లను అందించాల్సి ఉండగా.. గ్రామానికి ఎందరి చొప్పున ఎంపిక చేస్తారోనని అందరిలో ఆతృత నెలకొంది. అధికారుల మాటల ప్రకారం గ్రామానికి 10 నుంచి 15ఇండ్లు మాత్రమే వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

సొంత ఇండ్లు లేక అవస్థలు..!

ఇందిరమ్మ ఇండ్ల కోసం జిల్లావ్యాప్తంగా 1.99లక్షల మంది ప్రజాపాలన సభల్లో దరఖాస్తులు అందించగా.. అధికారులు వీటిని పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇందులోనూ మలి విడతలో అందించేందుకు అధికారులు వడపోత ప్రక్రియ చేపడుతుండగా.. ఎవరికి ఇల్లు వస్తుందో తెలియక అయోమయానికి గురవుతున్నారు. మరోపక్క సొంత ఇండ్లు అనేక ఏండ్లుగా నిరుపేదలు అవస్థలు పడుతున్నారు. ఏండ్లుగా ఒకే ఇంటిలో ఉమ్మడి కుటుంబాలు జీవించడం..ఇంటికి ఆనుకొని గుడిసెలు వేసుకొని జీవించడం, మరికొందరు రేకుల షెడ్డులో జీవిస్తూ కాలం గడుపుతున్నారు. గత ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకపోవడంతో పదేండ్ల నుంచి సొంత గూడు కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పేరిట ఇండ్లు ఇస్తామని ప్రకటించడం..లబ్ధిదారుల ఎంపిక చేపడుతుండటంతో అర్హులమైన తమకు వస్తుందో లేదోనని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇండ్లు లేని వారిలో అత్యంత పేదరికం కలిగిన వారే అధికంగా ఉండటం.. అనేక మందికి శిథిలావస్థకు చేరుకోవడంతో సొంత ఇల్లు వస్తే బాగుంటుందని ఆశతో ఉన్నారు.ఈనెల 7వ తేదీ నాటికే రీవెరిఫికేషన్ ప్రక్రియ పూర్తికావాల్సి ఉండగా.. అధికారుల అలసత్వం కారణంగా ఆలస్యం జరుగుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వర్షాకాలం వచ్చే లోపు ఇండ్లు పూర్తిచేస్తేనే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వారం రోజుల్లో పూర్తవుతుంది

జితేందర్‌రెడ్డి, జడ్పీ సీఈఓ, ఆదిలాబాద్

ఇందిరమ్మ ఇండ్ల కోసం తొలి విడతలో 17గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. యాప్ ద్వారా ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. మలి విడత కోసం రీవెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుంది. వారం రోజుల్లో రీవెరిఫికేషన్ ప్రక్రియ పూర్తికానుంది. దీని తర్వాత గ్రామాల వారీగా ఎంపిక చేసిన వారి వివరాలను వెల్లడిస్తాం.

సాగునీటి కోసం రైతుల రాస్తారోకో



నవతెలంగాణ-దండేపల్లి

కడెం ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తానని చెప్పి ఇప్పుడు వారబంధి పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సాగు నీరందక తమ పంటలు ఎండిపోతున్నాయని తాళ్లపేట, మాకులపేట గ్రామాల రైతులు నాగసముద్రం వద్ద శనివారం రాస్తారోకో చేపట్టారు. కడెం ప్రాజెక్టు 24 డిస్ట్రిబ్యూటరీ ద్వారా తమకు సాగు నీరు అందాల్సి ఉన్న సాగునీరు అందించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. అధికారులకు మొరపెట్టుకున్న తమ గోడు వినిపించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయకు అతీతంగా రైతులంతా ఏకమై ఆందోళన చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. తమ పంటలకు నిరందకుంటే తాము ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే నీరందించేలా చర్యలు చేపట్టాలని లేదంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు. రాస్తారోకోతో రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ తహసీనుద్దీన్ అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడి ఆందోళన విరమించాలని రైతులను కోరగా రైతులు వినకపోవడంతో సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సాగు నీరందేల చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-జైపూర్

మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పాగిడి దుర్గారావు భార్య ఇటీవల మృతి చెందగా శనివారం డీసీసీ జనరల్ సెక్రెటరీ రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆయనను పరమార్శించారు. సీనియర్ నాయకుడు దుర్గారావు భార్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు డీసీసీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్‌రెడ్డి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆపద సమయంలో పార్టీ అండగా నిలుస్తుందని, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఇలాంటి వ్యవహారాల్లో ముందుగా ఉంటారని తెలిపారు. సీనియర్ నాయకుడైన దుర్గారావుకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు



నవతెలంగాణ-జైపూర్

మండలంలోని టేకుమట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణి ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందింది. విధుల పట్ల ఉత్తమమైన సేవలు అందిస్తున్నట్లు గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో సదరు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణిని శాలువాతో సన్మానించారు. కాగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికైన శ్రావణిని స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపురావు అభినందించారు.

బాలల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలో బాలల సంరక్షణ దిశగా ప్రత్యేక దృష్టి సారించి అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం నస్పూర్ మండల కేంద్రంలోని బాలసదనం భవనం నిర్మాణానికి డీసీపీ ఎ భాస్కర్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫాన్‌లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా రూ. కోటి 34 లక్షల మిషన్ వాత్సల్య నిధులతో నూతన బాల సదనం భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా బాల సదనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బాలలు పాల్గొన్నారు.

గుట్ట ప్రదక్షిణలో భారీగా భక్తులు

నవతెలంగాణ-జైపూర్

వేలాల గట్టుమల్లన్న గిరి ప్రదక్షిణకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. శనివారం 5వ గిరి ప్రదక్షిణలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ప్రతి నెల ఆరుద్ర నక్షత్రమును గిరి ప్రదక్షిణ కొనసాగుతుండగా పరిసర మండలాల వారితో పాటు వివిధ జిల్లాలకు చెందిన భక్తులు వందలాదిగా తరలివస్తున్నారు. హైదరాబాద్ చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో కొనసాగుతుండగా 5వ గిరి ప్రదక్షిణలో సురేష్ ఆత్మారాం కుమారుని ఆధ్వర్యంలో కొనసాగింది. అనంతరం గట్టుమల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా గిరి ప్రదక్షిణకు భారీగా వచ్చిన భక్తులకు దాతల సహకారంతో స్థానికంగా అన్నదానం ఏర్పాటు చేసినట్లు గిరి ప్రదక్షిన కమిటి సభ్యులు తెలిపారు.

శ్రామిక మహిళలకు రక్షణ కల్పించాలి

- ఆశ వర్కర్‌పై అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలు

నవతెలంగాణ-మంచిర్యాల

శ్రామిక మహిళలకు రక్షణ కల్పించాలని ఆశ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క డిమాండ్ చేశారు. శనివారం ఆశ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ), ఐద్వా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని చార్వాక హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జగిత్యాల జిల్లాలో గత పది రోజుల క్రితం ఆశా వర్కర్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ బెల్లంపల్లి చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంగులు, అర్చటాలు చేసే ప్రభుత్వాలకు మహిళల రక్షణ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పది రోజుల క్రితం జగిత్యాల జిల్లాలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న ఆశ వర్కర్ దగ్గరకు గుర్తు తెలియని వ్యక్తి వచ్చి మాయ మాటలు చెప్పి ఇంటి దగ్గర దించుతానని బండి ఎక్కించుకొని వెళ్లే క్రమంలో ఎవరు లేని సమయాన్ని చూసి ఆశా వర్కర్‌పై దాడి చేసి అత్యాచారానికి పాల్పడి చిత్ర హింసలకు గురి చేశాడని, విషయం ఎవరికైనా చెపితే చంపేస్తా అని బెదిరింపులకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. సమాజంలో రోజు రోజుకు మహిళలపైన అత్యాచారాలు దాడులు, గృహింసలు వరకట్న వేధింపులు పెరిగిపోతున్నప్పటికి ప్రభుత్వాలు మహిళల రక్షణ చట్టాలు పగడ్బందీగా అమలు చేయడంలేదన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా శిక్షించాలన్నారు. దళిత మహిళ అయిన ఆశా వర్కర్‌ను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని తన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి ఆశా, ఐద్వా నాయకులు ఉమారాణి, సమ్మక్క, పద్మ, సీఐటీయూ నాయకులు దుంపల రంజిత్, దూలం శ్రీనివాస్, బోడేంకి చందు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన వారిపై దేశద్రోహం కేసుపెట్టాలి

- అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిపై దేశద్రోహం కేసు పెట్టాలని, ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. భారత దేశానికి దిశా నిర్దేశనం చేసి గొప్ప రాజ్యాంగం అందించిన మహనీయుడు, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌తో పాటు దేశ నాయకులను అవమానించడం అంటే దేశద్రోహానికి పాల్పడటమే అవుతుందన్నారు. నేడు దేశంలోని అగ్రవర్గాలే అంబేద్కర్ గొప్పధనాన్ని కొనియాడుతున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగితే అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ, జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, లింగంపల్లి వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు భైరం లింగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, అలుగునూరి నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు కండె మొగిలి, అడ్లూరి శివకుమార్, లింగంపల్లి సుధాకర్, దుంపల భాస్కర్, జక్కుల రాజలింగు, కల్లేపల్లి సునీల్, బన్న శ్రీనివాస్, దాసరి రవి, దేవి మోహన్ పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన మహిళలు

నవతెలంగాణ-జైపూర్



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తున్న మహిళా సభకు మండలం నుంచి మహిళలు భారీగా తరలివెల్లారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోనుండగా ఆ సభలో పాల్గొనేందుకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు తరలివెల్లారు. ఈ మేరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో తరలివెల్లారు.



జన్నారం : సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మహిళా దినోత్సవ కార్యక్రమానికి జన్నారం మండల ఐకేపీ మహిళలు శనివారం భారీగా తరలి వెళ్లారు. ఈ సదస్సుకు వసుంధర మహిళ మండల సమైక్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఐకెపి మహిళలు వసుంధర గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు పిక్చర్ టైం థియేటర్‌లో క్రికెట్ లైవ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

చాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను నేడు జిల్లా కేంద్రంలోని పిక్చర్ టైం థియేటర్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు నిర్వాహకుడు అనిల్ కుమార్ తెలిపారు. మధ్యాహ్నం 1:30కు ప్రారంభం కానున్న మ్యాచ్‌కు రూ.150 రూపాయలు టికెట్ ధర నిర్వహించడం జరిగిందని, టికెట్లు తక్కువగా ఉండడంతో ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవచ్చని, ఆఫ్‌లైన్‌లో థియేటర్ వద్ద టికెట్లు తీసుకోవచ్చని, వీక్షకులు దీనిని వినియోగించుకోవాలన్నారు.

నేడు గోలేటి శ్రీభీమన్న జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని గోలేటి శ్రీ భీమన్న జాతర ఉత్సవాలను నేటి నుంచి జరగనున్నాయని ఆలయ పూజారి హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడ భక్తులు ఆది, బుధవారం వచ్చి మొక్కులు తీర్చుకుంటారన్నారు. ఈ జాతరను విజయవంతం చేయాలని కోరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంఉలు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు.

వీహెచ్‌పీ కమిటీ నియామకం

నవతెలంగాణ-సిర్పూర్(టి)

వీహెచ్‌పీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కౌటాల ప్రఖండ విస్తృత స్థాయి సమావేశాన్ని శనివారం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జిల్లా అధ్యక్షులు రేవెల్లి రాజలింగ అధ్యక్షత నిర్వహించారు. ఇందులో ఏకగ్రీవంగా కౌటాల ప్రఖండ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గజ్జెల దత్తుమూర్తి, ఉపాధ్యక్షుడిగా పైడి గిరీష్‌కుమార్, థోర్ గణేశ్, పైడి విలాష్, కార్యదర్శిగా రాపర్తి శ్రీకాంత్, మాతృశక్తి సంయోజిక జ్యోతి, భజరంగ్ దళ్ సంయోజక్ ప్రశాంత్, సహ సంయోజక్ సిడాం భీమ్‌రావు, అలాగే సిర్పూర్ ఖండ భజరంగ్‌దళ్ మండల అధ్యక్షులుగా బందేళ్ల శివ, ఉపాధ్యక్షుడిగా వోడ్డేట్టి సందీప్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు గొట్టిపర్తి కనకతార, కార్యదర్శి వేముల రమేష్, గౌరక్షక్ కుసుమరేవంత్, కంచి వేణు, కారం హనుమంతు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆసిఫాబాద్

గత మున్నూరు కాపు సంఘం పదవీకాలం పూర్తి కావడంతో సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక జిల్లా కేంద్రంలో జరగగా జిల్లా అధ్యక్షులు మిట్ట వెంకన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా చిలుకూరి శంకర్, గుర్రాల వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా పొలంపల్లి గణపతి, ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి శంకర్, కుందవరపు గోపాల్, ప్రధానకార్యదర్శిగా చిలుకూరి సతీష్, కోశాధికారిగా గడ్డల శంకర్, ప్రచార కార్యదర్శిగా పూధరి నారాయణ, జయింట్ సెక్రటరీగా మేకర్తి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. గత మండల అధ్యక్షులుగా సుంకరి పెంటయ్యతో పాటు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గడ్డల సురేష్, మనిగొండ వెంకటేశ్, గాజుల జక్కయ్య, మిట్ట తిరుపతి, గాజుల సత్యనారాయణ, బాల్దారపు మధుకర్, భూసి భీమేశ్, మిట్ట పోషణ, చిలుకూరి తిరుపతి పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు

నవతెలంగాణ-జైపూర్



ఎల్ఆర్ఎస్ ద్వారా ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తుదారులకు ఎలాంటి సందేహాలున్నా హెల్ప్ డెస్క్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలని స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక ఎంపీఓ శ్రీపతి బాపురావుతో కలిసి హెల్ప్‌డెస్క్ పని తీరును పరిశీలించిన ఆయన మండల పరిధి ఎల్ఆర్ఎస్ ధరఖాస్తుదారులు ఇక్కడ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధరఖాస్తుదారులు ఎలాంటి సమాచారం కోసమైన హెల్ప్‌డెస్క్ నెంబర్‌కు నేరుగా ఫోన్ కాల్ చేసి సమాదానం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్ రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పాఠశాలలో ఆకట్టుకున్న ఆహార మేళా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పట్టణంలోని సెంట్ జోసఫ్ కాన్వెంట్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన ఆహార మేళా ఆకట్టుకుంది. చాలా రకాల వంట పదార్థాలు విద్యార్థులకు ఉపయోగపడే మేధాశక్తి పుస్తకాలు, ఆట వస్తువులు, చిన్న పిల్లలకి, రైలు బండి, ఉత్సాహంగా డిజె సౌండ్లు, జంపింగ్ జపాన్, మిక్కీమౌస్, విద్యార్థులు తమ తల్లిదండ్రుల సహకారంతో తయారు చేసి ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్, రోస్ హాజరై విద్యార్థులు తయారు చేసిన వంటకాల రుచులు చూసి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

నవతెలంగాణ-ఉట్నూర్



ఇంద్రవెల్లి మండలంలోని బిక్కుతండా గ్రామంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని శనివారం బిక్కుతండా గ్రామస్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఎండల తీవ్రత పెరగడంతో తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. గ్రామానికి తాగునీరు అందే విధంగా చూడాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలి

- టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మహిళలు తమ హక్కులను సాధించుకోవడం కోసం నిరంతరం పోరాడాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య అన్నారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో స్థానిక భాషెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. మహిళల హక్కుల రక్షణకు భంగం వాటిల్లినపుడు ప్రభుత్వ జిల్లా లీగల్ సెల్‌ను వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు స్వీయ రక్షణ కోసం ఉపాధ్యాయులు తర్ఫీదునివ్వాలని అన్నారు. మహిళలు తమ పిల్లలకు సమాజంలో జరుగుతున్న ఆకృత్యాల గురించి తెలియజేయాలని, జాగ్రత్తలు నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.కిష్టన్న, ప్రధాన కార్యదర్శి వి.అశోక్, ఉపాధ్యక్షులు ఎ.సురేఖ, కార్యదర్శులు కె.శ్రీలత, ఆర్.మీరా, సోషల్ మీడియా కన్వీనర్ కె.శంకర్, జిల్లా కమిటీ సభ్యులు పి.స్వరూప, డి.రజిని, సువర్ణ, శ్రావణి, ఐద్వా అధ్యక్షులు శకుంతల, జమున, సీఐటీయూ ఉపాధ్యక్షులు వెంకటమ్మ పాల్గొన్నారు.

పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో...

మహిళలపై జరుగుతున్న హింస, అణిచివేతను అరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం కళావతి పేర్కొన్నారు. శనివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దస్నాపూర్‌లోని కుమురంభీం భవనంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభను జిల్లా ఉపాధ్యక్షురాలు సందర్ల సుజాత అధ్యక్షతన నిర్వహించగా ఆమె ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు అరికట్టడంలో మన ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మద్యం, మత్తు పదార్థాలను అరికట్టకుండా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను హింసను అరికట్టడం సాధ్యం కాదనే విషయాన్ని మర్చిపోయి మన ప్రభుత్వాలు మహిళా సాధికారత సాధిస్తామని మహిళా దినోత్సవాన్ని వేడుకగా జరుపుతున్నారన్నారు. అదేవిధంగా మహిళలకు ఇంటిలో పని ప్రదేశాలలో రక్షణ లేకుండా పోతుందన్నారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు అనిత, సుజాత, కృష్ణవేణి, లక్ష్మి, నీలమ్మ పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో...

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు జే.కృష్ణకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఇటీవల జరిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాలలో మహిళలు అధిక సంఖ్యలో నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 2024 డిఎస్సీ ద్వారా నియమితులైన మహిళా ఉపాధ్యాయులను టీయూటీఎఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం, రాష్ట్ర మహిళా సహ అధ్యక్షురాలు సుజాత, జిల్లా ప్రధాన కార్యదర్శి జలంధర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, అరుణ, వనజ రెడ్డి, జ్యోత్స్నరెడ్డి, కిరణ్ బాల, వివిధ మండలాల మహిళా బాధ్యులు రాథోడ్ రీమా, లలిత, పుష్పలత, మీరా పాల్గొన్నారు.

సాయి వైకుంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో...

డాక్టర్ రవికిరణ్ సాయి వైకుంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. దీనికి రిటైర్డ్ ప్రొఫెసర్ సల్ల విజయబాబు హాజరై మాట్లాడారు. సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరు సమానమేనని, వారు బండికి రెండు చక్రాల వంటి వారని అన్నారు. తల్లి తన కూతురును, కొడుకును సమానంగా పక్షపాతం లేకుండా విద్యను నేర్పించాలని, కొడుకుకు కూడా వంట పని నేర్పించాలని అన్నారు. ప్రతి అమ్మాయినీ సోదరిగా చూడాలని, విలువలని నేర్పించాలని అన్నారు. ప్రతి మహిళ ఆర్థిక స్వాతంత్ర్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మంజుల, ట్రస్ట్ టీచర్స్ అందుగుల శ్రావణి, పూజ రాథోడ్, ప్రవళిక, మీనా, జ్యోతిలను ఘనంగా శాలువాతో సన్మానించారు.

పీఆర్టీయూ ఆధ్వర్యంలో...

మున్సిపల్ మహిళ కార్మికుల సేవలు గొప్పవని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్, నర్ర నవీన్ యాదవ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పీఆర్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కాల దత్తు, బీసీ సంఘం అధికార ప్రతినిధి కాసర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



తలమడుగు

ఉట్నూర్ : సమస్త జగతికి మూలాధారం స్త్రీలని, మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలమని వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని లక్కారం గ్రామపంచాయతీ పరిధిలోని రాంజీగోండు భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వెడ్మ ఫౌండేషన్ తరపున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ దాకా పురుషులతో సమానంగా మహిళలు నేటి తరంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఒక స్త్రీ తలచుకుంటే సాధించలేనిది ఏదీ ఉండదని అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే బాధ్యత ప్రతి మహిళలపై ఉందని అన్నారు. అనంతరం డాక్టర్లకు, అంగన్‌వాడీ టీచర్‌లకు, ఆశావర్కలకు, వెడ్మ ఫౌండేషన్ తరపున శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

న్యూనలంద పాఠశాలలో....

మండలంలోని లింగోజి తండ గ్రామపంచాయతీలోని న్యూనలంద పాఠశాలలో మహిళ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ జాదవ్ వసంతరావు మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. సమాజంలో విద్య అనేది చాలా కీలకమని సూచించారు. ప్రతి ఒక్కరూ విద్య నేర్చుకోవాలని కోరారు. మహిళలకు గౌరవిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. అన్ని రంగాలలో పురుషులతో సమానంగా స్త్రీలు కూడా కుటుంబాలతో తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జాదవ్ సక్కుబాయితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్, ఉమాదేవి, మౌనిక, భాగ్యశ్రీ, ప్రియ, సుప్రియ పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నిర్మల్ ఆర్టీసీ ప్రయాణం ప్రాంగణంలో కేకులు కట్ చేసి స్వీట్లుపంచుకొని ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ముఖ్యఅతిథి విచ్చేసిన నిర్మల్ ఆర్డీఓ రత్నాకళ్యాణి, నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులు రేణుక, పద్మ వాణి, జ్యోతి, చందన, ఉపాధ్యాయులు, వ్యాపారులను ఆర్టీసీ పురుష ఉద్యోగుల సతీమణులను సన్మానించారు. అలాగే ఉద్యోగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా కండక్టర్లను ప్రశంస పత్రాలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కూచిపూడి, భరత నాట్యం సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్, మహిళా ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో...

ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ నేటికీ మహిళలపై వివక్షత కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి రాజన్న, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు గంగామణి, లక్ష్మి తశ్రీన్, లత, లలిత, విజయ పాల్గొన్నారు.

తలమడుగు : మండలంలోని సుంకిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు పండ్లు అమ్ముకునే మహిళకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం పాఠశాలలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అదే గ్రామానికి చెందిన 75 సంవత్సరాల తుమ్మ గంగమ్మను అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. పాఠశాల విద్యార్థులకు ఆరు నుంచి పదో తరగతి బాలికలకు చిత్రలేఖనం ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి విద్యార్థినులు కష్టపడే మనస్తత్వం, సంస్కారం నేర్చుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి అన్నారు. అంతకుముందు భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.గజానన్, వై.రామ్‌రెడ్డి, సుకుమార్ పెట్కులే, సి.శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, పీడీ నాందేవ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ ఎ.సరోజను తెలంగాణ కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజలింగు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌రూరల్ : ఎంఈఓను సన్మానిస్తున్న కిసాన్ కాంగ్రెస్ నాయకులు బోరంచు శ్రీకాంత్‌రెడ్డి



నిర్మల్‌టౌన్ : ఆర్టీసీ మహిళా సిబ్బంది



ఉట్నూర్ : న్యూనలంద పాఠశాలలో మహిళ దినోత్సవం



ఆదిలాబాద్‌టౌన్ : సాయివైకుంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం

బాలింత హఠాన్మరణం

- అంత్యక్రియలకు వెడ్మ ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని లక్కారం గ్రామంలోని ఆదివాసీ కోలాం తెగకు చెందిన నెల రోజుల బాలింత ఆత్రం శ్రీవిద్య శుక్రవారం రాత్రి హఠాన్మరణం చెందింది. దీంతో ఆ పసికందుకు తల్లి బంధం దూరమైంది. విషయం తెలుసుకున్న వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తీవ్రంగా చలించిపోయారు. మానవతా దృక్పథంతో స్పందించి శ్రీవిద్య అంత్యక్రియలకు వెడ్మ ఫౌండేషన్ తరుపున శ్రీవిద్య తల్లి టెకం లక్ష్మికు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వెడ్మ ఫౌండేషన్ సభ్యులు మెస్రం నగేష్, కనక సుధాకర్, మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, ఏఎంఎస్ షేక్ ఓసామా పాల్గొన్నారు.

లిప్రా సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ప్రభుత్వ ఆస్పత్రులో లిప్రా సొసైటీ, మ్యాన్ కైండ్ వారి ఆర్థిక సహాయంతో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సమత, ఆర్ఎంఓ డాక్టర్ గాయత్రి, నర్సింగ్ సూపరింటెండెంట్ వనజ, విజయలక్ష్మి, అపర్ణ, ఉమా, ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నారాయణరావు, లిప్రా స్టాఫ్ కిషన్‌రావు, పల్లవి, స్రవంతి, లత పాల్గొన్నారు.

16న తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పరీక్ష

నవతెలంగాణ-ఉట్నూర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఈనెల 16న నిర్వహించనున్నట్టు గిరిజన గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ అగస్టిన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను విద్యార్థులు ఈనెల 7 నుంచి ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఈఎంఆర్ ఉట్నూర్, సిర్పూర్, కాగజ్‌నగర్‌లో పరీక్ష కేంద్రాలు ఉంటాయని తెలిపారు.

ఎద్దు దాడిలో వృద్ధుడి మృతి

నవతెలంగాణ-ఉట్నూర్



రోడ్డుపై వెళుతున్న వృద్ధుడుపై ఎద్దు దాడి చేయడంతో వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని శ్యామ్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్యామ్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని భుదుందేవ్‌నగర్‌కు చెందిన మక్కుల సాయిలు రోడ్డుపై వెళుతుండగా ఒక్కసారి ఎద్దు దాడి చేసింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికులు గమనించి, ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్స్‌కు సన్మానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ప్రిన్సిపాల్ సంగీతను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఖడ్సే అక్షయ్, కో కన్వీనర్ నిఖిల్, జిల్లా హాస్టల్ కన్వీనర్ మహేష్, సిద్ధు, సాయి మహిళా కార్యకర్తలు సరిత, రజని పాల్గొన్నారు.

ఎస్ఆర్ పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



సర్ సీవీ రామన్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో శనివారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి డీఈఓ ప్రణీత ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడానికి చేసిన భౌతిక, రసాయన శాస్త్రం ఇతర విషయాలలో చేసిన ప్రయోగశాలను చూసి అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ సరోజ, డీఎస్ఓ రఘు రమణ, జోనల్ శ్రీనివాస్, డీన్ దేవదాస్, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కాల్ సెంటర్ ఏర్పాటు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎల్ఆర్ఎస్ లే అవుట్ క్రమబద్ధీకరణపై సందేహాల నివృత్తి కోసం 8309959444 మొబైల్ ఫోన్ నెంబర్‌కు కాల్ చేయాలని కలెక్టర్ రాజర్షిషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనుమతి లేని లే అవుట్ క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను పరిష్కరించేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి దరఖాస్తుదారులకు సహాయం చేసే దిశగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎల్ఆర్ఎస్ అవుట్ క్రమబద్ధీకరణపై ఏమైన సందేహాలు ఉంటే కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఎర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నెల మార్చి 31లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించే వారికి 25 శాతం రిబేట్ వర్తిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఎన్ఎస్ఎస్ క్యాంపులో ఆర్జీయూకేటి విద్యార్థులు

నవతెలంగాణ-ముధోల్



ఆర్జీయూకేటీలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో మూడు రోజుల మార్చి 8 నుంచి 10వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ క్యాంపును ముధోల్ మండలం విట్టోలి గ్రామంలో ప్రారంభించారు. క్యాంపు మొదటి రోజులో భాగంగా విట్టోలి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంఈఓ రమణారెడ్డి, హెచ్ఎం రమేష్, పంచాయతీ సెక్రటరీ అనూష సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమణారెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు గ్రామాలను దత్తత తీసుకొని, గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచడం వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో చైతన్యం పెరుగుతేనే దేశంలో ఆర్థిక, సామాజిక సాంస్కృతిక పరమైన అంశాల్లో ముందడుగు ఉంటుందని తెలిపారు. పంచాయతీ సెక్రటరీ అనూష మాట్లాడుతూ విట్టోలి గ్రామాన్ని దత్తత తీసుకొని క్యాంపు నిర్వహించడం ఎంతో అభినందించదగిన విషయమని పేర్కొన్నారు. విద్యతో పాటు సామాజిక సేవ చేయటం విద్యార్థుల్లో ఒక భాగమై ఉండాలని కోరారు. మూడు రోజుల కార్యక్రమంలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కోఆర్డినేటర్ డాక్టర్ రాకేష్‌రెడ్డి తెలిపారు. విట్టోలితో పాటు విటోలి తండాలో కూడా క్యాంపు నిర్వహించనునట్టు తెలిపారు. ఈ క్యాంపుకు సహకరించిన ఓయస్డి ప్రొఫెసర్ మురళీధర్షన్, ఏఓ రణధీర్ సాగిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్ వనిత, మాజీ సర్పంచ్ సత్యగౌడ్, గ్రామ యువ నాయకులు నగేష్ పటేల్, సిబ్బంది పాల్గొన్నారు.



బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బ్యాంకు అఫ్ మహారాష్ట్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రలోని బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర ఆవరణలో దాదాపు 100 మంది మహిళ పారిశుధ్య కార్మికులకు ఆత్మీయ సన్మానం చేసి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి కాంతారావు మాట్లాడుతూ మహిళా కార్మికుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి హరికిషన్, యూత్ ప్రెసిడెంట్ రవీంద్ర నాథ్, సూర్య చౌవాన్, శ్రీనివాస్ క్యాషియర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం

నవతెలంగాణ-సిర్పూర్(టి)



కక్షిదారులు పట్టింపులకు పోకుండా రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి అజయ్ ఉల్లం అన్నారు. శనివారం జూనియర్ సివిల్ కోర్ట్ ఆవరణలో లోక్ ఆధాలాత్ నిర్వహించారు. ఇందులో వివిధ పోలీస్ స్టేషన్‌లో పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీమార్గం ద్వారా ఇరువర్గాలను నచ్చజెప్పి పరిష్కరించి రాజీ పత్రాలను అందించారు. జాతీయ లోకాదాలలో 498 కేసులు పరిష్కారం కాగా వివిధ కేసుల్లో ద్వారా రూ.13,42,050 జరిమానాలు విధించినట్లు న్యాయమూర్తి తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి గణపతి, సీనియర్ న్యాయవాదులు రైస్‌హైమద్, శంకర్‌రావు, శ్రీనివాస్, కళ్యాణ్, సతీష్ ఉన్నారు.

పేద పిల్లలకు సాయం అభినందనీయం

నవతెలంగాణ-కౌటాల



పేద పిల్లలకు సాయం చేయడం అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి గావుడె హనుమంతు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ డీలర్ జానకీరాం 90 మంది పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లు, గ్లాసులు అందించడాన్ని మెచ్చుకున్నారు. అనంతరం జానకీ రాం మాట్లాడుతూ నేను కూడా ఒక పేద కుటుంబం నుండి వచ్చానని పేద పిల్లలకు సాయం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మహిళా ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినట్లుగా చైల్డ్ కేర్ లీవ్ 2 సంవత్సరాలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ సిస్టంలో పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం వర్తింపజేస్తూ బేసిక్ పే ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో 'ప్రమాదంలో మహిళల హక్కులు-మన కర్తవ్యం' అనే అంశంపై నిర్వహించిన మహిళా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్‌ల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, అవర్ లీ బేస్డ్ టీచర్లుగా ఉన్న అందరికీ భారతీయ లేబర్ కోడ్‌కు అనుగుణంగా మినిమం పే వర్తింపజేయాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు ఆగాలని ఇప్పటికే ప్రభుత్వం తీసుకొచ్చిన నిర్భయ, గృహహింస, వరకట్న చట్టంలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం ప్రయత్నం చేయాలని, దానికోసం బడ్జెట్‌లో కేటాయింపులు పెరగాలని, కేటాయించిన నిధులు తప్పకుండా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. మద్యం వల్ల ఎన్నో కుటుంబాల్లో తగాదాలు పెరిగి విడాకులు పెరుగుతున్నాయని, గృహహింస పెరగడానికి కారణం అవుతుందని ప్రభుత్వాలు ఆదాయ మార్గంగా చూడడం కాకుండా మద్యం పాలసీని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శారద, అధ్యాపకులు జ్యోతి, గంగామణి, ఉష, తిరుమల మాట్లాడుతూ మార్పు కుటుంబం నుంచే మొదలు కావాలని, కుటుంబంలో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లల్ని చూడడంలో తమ ఆలోచన విధానం మార్చుకోవాలని, వివక్షత పద్ధతులు మారితే ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ధైర్యంతో సమస్యలను ఎదుర్కోవాలని, నేటి సమాజంలో హక్కుల కోసం పోరాటంలో మహిళలు ముందుండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శారద, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుజాత, అధ్యాపకురాలు తిరుమలను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా జిల్లా కమిటీ సభ్యురాలు సబిత, సమత కుమారి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

గెలుపోటములను ఒకేలా స్వీకరించాలి



నవతెలంగాణ-కెరమెరి

గెలుపోటములనూ ఒకేలా స్వీకరించాలని మాజీ ఎంపీపీ పెందూర్ మోతిరాం అన్నారు. జాతరలో ఏర్పాటు చేసిన కబడ్డీ ఫైనల్ పోటీల్లో గెలుపొందిన జట్లకు శనివారం బహుమతులు ప్రధానం చేసి మాట్లాడారు. మారుమూల గ్రామాల్లో క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో మానసిక ఆనందంతో పాటు, శారీరక సౌష్టవం ఏర్పడుతుందన్నారు. ఫైనల్లో గెలుపొందిన టీఎంకే సుల్తాన్ కూడా జట్టుకు రూ.21 వేల బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతి అడ్డేసారా జట్టుకు రూ.15 వేలు ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ మండల అధ్యక్షుడు కుమ్రం భీం రావు అందజేశారు. తతీయ బహుమతి బోరిలాల్‌గూడ టీమ్ రూ.10 వేలు బీజేపీ మండల అధ్యక్షుడు సెద్మకి తుకారాం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెందోర్ ఆనంద్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు దండుగుల ఎల్లప్ప, శ్రీనివాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జీఓ ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి



నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి ఏరియా గోలేటిలో విధులు నిర్వహిస్తున్న నర్సరీ కార్మికులకు జీఓ ప్రకారం కనీస వేతనాలు, బోనస్, సీఎంపీఎఫ్ అమలు చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. శనివారం జీఎం ఎం.విజయభాస్కర్‌రెడ్డిని సీఐటీయూ ఆధ్వర్యంలో నర్సరీ కార్మికులు వినతిపత్రం అందించారు. సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, బోనసు, సీఎం పాఎఫ్ అమలు చేయాలని, తేది 14ఫిబ్రవరి2025న సింగరేణి యాజమాన్యం (డైరెక్టర్ పీఅండ్‌పీ) సర్క్యులర్‌ను విడుదల చేసిందన్నారు. ఈ సర్క్యులర్ ప్రకారంగా 1మార్చి2025 నుండి నర్సరీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం, అన్ స్కిల్డ్ వేతనం అలాగే బోనస్ 8.33శాతం, సీఎంపీఎఫ్, మెడికల్ అమలు చేయాలని జీఎంలకు ఆదేశాలు జారీచేసిందన్నారు. సర్క్యులర్ ప్రకారం నర్సరీలలో పనిచేస్తున్న మహిళ కాంటాక్ట్ కార్మికులకు మార్చి 1 నుండి కనీస వేతనం స్కిల్డ్, బోనస్, సిఎంపీఫ్ అమలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకొవాలన్నారు. కార్యక్రమంలో గోలేటి బ్రాంచి అధ్యక్షురాలు రాంపల్లి శారద, బింగి విజయలక్ష్మీ, వదస్కర్ వనితా, సల్లూరి లక్ష్మీ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

భూములను రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దరఖాస్తుదారులు, సబ్ రిజిస్టర్ రైటర్స్‌కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకొని రెగ్యులరైజేషన్ కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పించిందన్నారు. 25శాతం తగ్గింపును దరఖాస్తు దారులు వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 31లోపు అవకాశం ఉందని జిల్లాలోనీ రెండు మున్సిపలిటి పరిధిలో 3529 దరఖాస్తులు రాగా 3102 గుర్తించి ఎల్ఆర్ఎస్ కట్టేందుకు లెటర్స్ పంపించడం జరిగిందన్నారు. 335 గ్రామపంచాయతీలలో 4170 దరఖాస్తులు రాగా 1665 పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 32 మంది ఎల్ఆర్ఎస్ కట్టి ప్రొసిడింగ్‌లు పొందినట్లు వివరించారు. సులభతరమైన సేవలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ కట్టిన దరఖాస్తుదారుడు పూర్తి హక్కులను పొందుతారని తెలిపారు. గతంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, మున్సిపల్ అధికారుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లిస్తే సంబంధిత అధికారులు పరిశీలిస్తారన్నారు. ఇంటి నిర్మాణంలో ఇబ్బందులు లేకుండా ఉండాలంటే తప్పనిసరిగా ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందన్నారు. బ్యాంకు రుణ సౌకర్యం కూడా పొందవచ్చని తెలిపారు. సందేహాలు నివృత్తి చేసుకునేందుకు గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులను నేరుగా వెళ్లి కలవాలన్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ హెల్ప్ డెస్క్ నెంబర్ 6300688040, 9494791569, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ హెల్ప్ డెస్క్ నంబర్ 9666468821, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయ హెల్ప్ డెస్క్ నంబర్ 9490873390తో పాటు అన్ని జీపీల్లో పంచాయతీ కార్యదర్శి నంబర్లతో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతిగౌడ్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి యశ్వంత్, అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

షాట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

- మూడు ఇండ్లు దగ్ధం, ఎద్దు మృతి
- బాధితులకు నాయకుల పరామర్శ



బాధితులకు ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని ఆడదస్నాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి షాట్‌సర్క్యూట్‌తో మూడు ఇండ్లు దగ్ధం అయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ధారవత్ బలరాం, దారవత్ నాందేవ్, ధారవత్ జమిందార్ నివాసాలపై నుంచి విద్యుత్ వైర్లు ఉండగా అవి రాత్రి సమయంలో గాలికి ఒకదానికి ఒకటి తగిలి మంటలు చెలరేగాయి. దీంతో ఇంటి సమీపంలో గడ్డి వాముపై పడటంతో మంటలు చెలరేగి ఇండ్లకు అంటుకున్నాయన్నారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా వాహనం వచ్చేలోపు ముగ్గురి ఇండ్లు పూర్తిగా దగ్ధం అయ్యాయని, పక్కనే ఉన్న పశువుల పాకకు నిప్పు అంటుకోవడంతో ఒక ఎద్దు మృతి చెందగా, మరో రెండు ఏడ్లకు తీవ్రగాయాలు అయ్యాయని తెలిపారు. దీంతో ముగ్గురి నిత్యావసర వస్తువులు, టివిలు ఫ్రిజ్‌లు పూర్తిగా కాలిపోయాయని, సుమారు రూ.లక్షల ఆస్తి నష్టం కలిగిందని తెలిపారు.

బాధితులకు నాయకుల పరామర్శ

ఇండ్లు కాలిపోయిన బాధితులకు మాజీ ఎంపీపీ మల్లికార్జున్ పరామర్శించి ఆర్థిక సాయం చేసి ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీపీతో పాటు మాజీ ఎంపీటీసీ ఆత్రం లింగు ఉన్నారు. సింగిల్‌విండో చైర్మెన్ అలీబీన్ అహమద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్నలి బాధిత కుటుంబాలను పరామర్శించి, నగదును అందించారు. ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం ఎమ్మెల్యే కోవ లక్ష్మితో మాట్లాడి బాధితులకు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులున్నారు.

వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థికాభివృద్ధి సాధించాలి

- సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థికాభివృద్ధి సాధించాలని సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని సర్‌సిల్క్ రామకృష్ణ వివేకానంద సెంటర్‌లో జాగృతి మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. మహిళలు వ్యాపారవేత్తలై నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ప్రోగ్రాం (పీఎంఈజీపీ) కింద ముద్ర లోన్లు, స్వయం సహాయక గ్రూపులకు స్త్రీ నిధి రుణాలు ఇస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు సూచించారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిందని, రాబోయే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో 33 శాతం నియోజకవర్గాలను మహిళలకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్, డాక్టర్లు సునీత, అశ్విని పాల్గొన్నారు.

పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో..

పీఆర్‌టీయూటీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు అనిత, సునీత హాజరై మాట్లాడారు. పాఠశాల స్థాయి నుండే బాలికలు మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యారంగంలో ప్రస్తుతం బాలికలే ముందంజలో ఉన్నారని, మంచి ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు. ఇది మంచి పరిణామమని పేర్కొన్నారు. మండలంలోని ఆరెగూడ పాఠశాలలో స్కావెంజర్ తారాబాయిని ప్రధానోపాధ్యాయుడు పర్శ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో పలువురు ఉపాధ్యాయులు ప్రముఖ వైద్యురాలు అనితను ఘనంగా సత్కరించారు. అటు వైద్యురాలిగా, ఇటు సామాజిక కార్యకర్తగా డాక్టర్ అనిత సేవలందిస్తున్నారని కొనియాడారు. ఇందులో జిల్లా అధ్యక్షులు ఎటుకూరి శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్‌తో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎనగంటి భిక్షపతి, జాడి దేవాజీ ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌లో...

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా సిబ్బందిని సీఐ రాజేంద్రప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. సాయంత్రం మహిళా సిబ్బందికి సెలవు ప్రకటించారు. మహిళా సాధికారత, భద్రత కోసం తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా సీఐ అన్నారు.

జిల్లావ్యాప్తంగా "ఆమె"కు వందనం



ఆసిఫాబాద్ : జిల్లా జడ్జి దంపతులను సత్కరిస్తున్న కోర్టు సిబ్బంది

నవ తెలంగాణ-ఆసిఫాబాద్

సృష్టిలో సగం, మనిషి జన్మకు మూలం, ఓర్పు, నేర్పు, సహనం ఈ పదాల అన్నింటికీ ఒకే ఒక నిర్వచనం మహిళ. అటువంటి మహిళలను గౌరవించాలని తెలుపుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా శనివారం మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. పలుచోట్ల ప్రముఖులు పాల్గొని సంబరాలు నిర్వహించుకున్నారు.

ఆర్టీసీ డిపోలో

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి అనంతలక్ష్మి హాజరై మాట్లాడుతూ మహిళలకు విద్యతోనే మంచి గుర్తింపు లభిస్తుందని, మహిళలు, పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. మహిళల ప్రాధాన్యతను వివరించారు. ఆడపిల్లలను ఉన్నత చదువులను చదివించాలని అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని అన్నారు. ముందుగా ఆర్టీసీ డీఎం విశ్వనాథ్ డిపోలో అత్యధిక ఈపీకే తీసుకువచ్చిన మహిళా ఉద్యోగులను శాలువాతో ఘనంగా సన్మనించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని పలు ఆటలు పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారందరికీ బహుమతులు ప్రధానం చేశారు. వివిధ రూట్లో ప్రయాణించే మహిళ ప్రయాణికులకు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శారద, ఆర్టీసీ ఉద్యోగులు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గుండా శ్యాం అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్‌లో

జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు సందర్భంగా విద్యార్థుల తల్లులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు చిలువేరి వెంకటేశ్వర్లు, పాఠశాల కార్యదర్శి కోడిపాక వేణుగోపాల్, పాఠశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, పోషకులు పుల్లూరి స్వాతి, కాంద్రే దుర్గ, శ్రావణి, కోసరి విజయలక్ష్మి, రావుల కళ్యాణి, ఆచార్యులు శ్వేత, రాజేశ్వరి, అమరావతి, శారద, గుండేటి సరిత, అనుష, శ్రీలక్ష్మి, రాజ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో

జిల్లా కేంద్రంలోని కోర్టులో నిర్వహించిన వేడుకల్లో జిల్లా జడ్జి ఎంవి.రమేష్ దంపతులను సీనియర్ సింగిల్ జడ్జి యువరాజ దంపతులు సన్మానించగా, జూనియర్ సివిల్ జడ్జి అనంతలక్ష్మి దంపతులను జిల్లా జడ్జి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల శక్తి అనన్య సామాన్యమైనదని కొనియాడారు. ప్రతి ఒక్కరు వారి పట్ల దాతృత్వం కలిగి ఉండాలన్నారు. సమాజంలో ఇబ్బందులు పడుతున్న మహిళలకు కోర్టులు అండగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్లు పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో

స్థానిక పాత కూరగాయల మార్కెట్ వద్ద వెస్టిజ్ స్టోర్‌లో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సుప్రజ అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో లలిత, రాధిక, భాగ్యలక్ష్మి, గౌసియా బేగం, గోదావరి, మారుతి పటేల్, శంకర్ పటేల్, బాలేష్, అల్లూరి లోకేష్, వేములవాడ రమేష్, దుర్గం లింగయ్య, రమేష్ పాల్గొన్నారు.

ఆదివాసీ భవన్‌లో

ఆదివాసీ భవన్‌లో ఆదివాసీ మహిళలు నిర్వహించిన వేడుకలకు మాజీ సర్పంచ్ సరస్వతి, జీసీడీఓ శకుంతల ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేయగా కార్యక్రమాల్లో అర్జు మాస్టర్, జయంతి మహిళలు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని చెడువాయి ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎం రాకేష్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు అమ్మక్క, సరిత, భాగ్య, శోభ, కాశక్క, శశికళతో పాటు మహిళ ఉపాధ్యాయులు డి.శిల్ప, సిహెచ్.సుమిత, స్వప్నలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు, మహిళా ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్క మహిళా కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూనే, మరొక వైపు పాఠశాలలో వారి బాధ్యతలకు సంపూర్ణ న్యాయం చేస్తున్నారని కొనియాడారు. అనంతరం వారికి వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తార, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, తాజ్‌పాషా, రాజకమలాకర్‌రెడ్డి, అబ్దుల్, గ్రామ మహిళలు శశికళ, గీత పాల్గొన్నారు.

కౌటాల : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పోలీస్ స్టేషన్‌లో మహిళా ఉద్యోగులను సీఐ ముత్యం రమేష్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో విజయాలు సాధించి అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఎస్ఐలతో కలిసి మహిళా కానిస్టేబుల్ సిబ్బందిని సన్మానించి, కేక్ కట్ చేసి మహిళా కానిస్టేబుళ్లకు సీఐ ముత్యం రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. సర్కిల్‌లోని ఎస్ఐలు కమలాకర్, మధుకర్,ప్రవీణ్, నరేష్ ఉన్నారు.

కెరమెరి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మహిళా ఉపాధ్యాయురాళ్లు, ఇటీవల బదిలీలలో భాగంగా ఇతర పాఠశాలలకు బదిలైనఉపాధ్యాయురాళ్లను శాలువాలతో సన్మానించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాళ్లకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆడే ప్రకాష్, జాదవ్ రవీందర్, శివప్రసాద్, ఆడె మౌనిక, నందిని, ఉపాధ్యాయులు భాస్కర్, అజయ్, రంగయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

రెబ్బెన : ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో గోలేటి పట్టణంలోని సివిల్ కార్యాలయం వద్ద ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మహిళ దినోత్సవం సందర్భంగా వేడుకలను నిర్వహించారు. దీనికి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ముస్కె జ్యోతి హాజరయ్యారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు దారిశెట్టి అరుణ, జిల్లా నాయకులు పి.లక్ష్మి, పి.భాగ్యలక్ష్మి, గురువ, కవిత, శంకరమ్మ, నాగలక్ష్మి, దోంగ్రీ శంకరమ్మ, తారలి పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానం

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్త్ డిపార్ట్‌మెంట్ సింగరేణి మహిళ ఉద్యోగులు, ఐకేపీ మహిళలను యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఇందులో కాంగ్రెస్ జిల్లా నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండాశ్యాం, మాజీ సర్పంచ్ సోమశేఖర్, సీనియర్ నాయకులు కేసరి కిషన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మద్దెల సురేందర్ పాల్గొన్నారు.



పెంచికల్‌పేట్‌లో..



కెరమెరిలో..



కౌటాలలో..

హలో పద్మశాలి చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జన్నారం



హైదరాబాదులో నిర్వహించే అఖిలభారత పద్మశాలి 17వ జాతీయ మహాసభలు, ఎనిమిదవ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్లను శనివారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘ నాయకులు ఆవిష్కరించారు. సందర్భంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు చెట్పల్లి గంగయ్య మాట్లాడుతూ, పద్మశాలీలంతా ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనే తమ హక్కులను సాధించుకోవచ్చున్నారు. హైదరాబాదులో నిర్వహించే జాతీయ, మహాసభలకు పద్మశాలీలు అధికంగా తరలివెళ్లి ఆ సభను విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు చెటుపల్లి సత్యం, సత్యనారాయణ, వాసాల శ్రీనివాస్, వాసాల నరేష్, వాసాల మహేష్, వాసాల బాలయ్య, గోనే వెంకటేష్, చాట్ల తిరుపతి, చట్ల మల్లేష్, ఒడ్డేపెల్లి లింగన్న, చెటుపల్లి లచ్చన్న, మచ్చ శ్రీను, కట్కం కోటేష్, దామనపల్లి రాజన్న, రమేష్ పాల్గొన్నారు.

తప్పు నిర్ధారణ అయితే క్రమశిక్షణ చర్యలు

నవతెలంగాణ-నస్పూర్

జిల్లా కేంద్రంలోని గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నైతం శ్రీనివాస్, పీడీ ధనలక్ష్మిలకు సంబంధించి లైంగిక వేధింపుల కేసులో తప్పు నిర్ధారణ అయితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని లోకల్ కంప్లయింట్ కమిటీ సభ్యురాలు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కేసు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాల ప్రకారం లోకల్ కంప్లయింట్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, లైంగిక వేధింపులకు సంబంధించి కమిటీ పరిధిలో ఫిర్యాదులను తీసుకొని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నైతం శ్రీనివాస్, ధనలక్ష్మికి సంబంధించిన కేసులో లోకల్ కంప్లయింట్ కమిటీ ప్రతినిధులు వారు పని చేస్తున్న ప్రదేశాలలో ప్రాథమిక విచారణ చేపట్టడం జరిగిందని, విచారణలో నమోదు చేసిన వివరాలను సమగ్రంగా పరిశీలించి తుది చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఘనంగా మహిళా దినోత్సవం

నవతెలంగాణ-మంచిర్యాల

కాంగ్రెస్ మహిళ నాయకురాళ్లను శనివారం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు ఘనంగా సన్మానించారు. మహిళ దినోత్సవం సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలను సన్మానించిన ఎమ్మెల్యే మాట్లడుతూ మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని సూచించారు. నియోజక వర్గ మహిళలకు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళ నాయకురాళ్ల నియోజకవర్గ మహిళలు పాల్గొన్నారు.

జైపూర్ : సింగరేణి యాజమాన్యం మహిళా కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తోందని ఏఐటీయూసీ నవీన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఇందారం-1ఏ గని ఆవరణలో మహిళా కార్మికులను శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా మహిళా కార్మికుల చేతితో కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిట్ కార్యదర్శి అగ్గు శ్రీకాంత్, వైస్ ప్రసిడెంట్ పెద్దన్న, నాయకులు మధూకర్, రమేష్, మహేష్, వెంకటస్వామి, మనోహర్, అజయ్ పాల్గొన్నారు. అదేవిదంగా నర్సింగాపూర్(ఎస్) గ్రామంలో దళిత కుటుంబాల వారితో శనివారం ఎంపీడీఓ శ్రీపతి బాపురావు సమావేశమయ్యారు. మహిళ సాధికారత, అభివృద్ధి అనే అంశంపై సభ ద్వార మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ విద్యాసాగర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్‌తో పాటు మహిళలు పాల్గొన్నారు.



జైపూర్ : మహిళల కార్మికులను సన్మానించిన కార్మికులు

జైపూర్ మండల కేంద్రంలో

జిల్లా మహిళా సంఘం ఆధ్వర్యంలో బీసీ జిల్లా కోఆర్డినేటర్ అవిడపు అనిత ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అవని నుండి అంతరిక్షం వరకు హద్దులు లేకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాజకీయంగా మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించి చట్ట సభల్లో సమాన హోదా కల్పించాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలు గుర్తించాలని డిమాండ్ చేశారు.

భీమారంలో..

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సమావేశమైన మహిళలు మహిళ సాధికారత, అభివృద్ధి విషయంలో మాట్లాడినట్లు ఎంపీడీఓ మదుసుధన్ తెలిపారు. ప్రత్యక్ష రాజకీయాల్లో మహిళలకు సమమైన అవకాశాలు కల్పించాలని, మహిళలకు సముచితమైన గుర్తింపు అవసరమని పేర్కొన్నారు.

లక్షెట్టిపేట : నేటి సమాజంలో పురుషుల ప్రవర్తనలో మార్పు వస్తేనే మహిళలకు గౌరవం రక్షణ కలుగుతుందని లక్షటిపేట జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ తెలిపారు. శనివారం మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో మాట్లాడుతూ.. మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ పాల్గొన్నారు.

మహిళ కనిస్టేబుళ్లకు సన్మానం



మంచిర్యాల : మహిళలకు సన్మానం చేసిన ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని లక్షెట్టిపేట పోలీస్‌స్టేషన్ లో మహిళ కానిస్టేబుళ్లను సీఐ నరేందర్, ఎస్ఐ సతీష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అన్నిరంగాల్లో మహిళలు ముదుండాలని, సృష్టికి మూలం కూడా మహిళే, మహిళ లేనిదే మగవాళ్ళు కూడా ఏది సాదించలేరన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

ప్రశంసా పత్రం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా లక్షటిపేట పట్టణంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఎల్ సుష్మిత ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఏడీ, ఏఈ తోపాటు సిబ్బంది ఆమె అభినందించారు.

జన్నారం : మహిళలు స్వశక్తితో ఎదిగి ఇతర మహిళలకు ఆదర్శంగా నిలిస్తేనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తిమ్మాపూర్ గ్రామ ప్రత్యేక అధికారి మండల వ్యవసాయ శాఖ అధికారి సంగీత, ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మండలములోని, తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో ఫోన్కాల్ మేజర్ గ్రామపంచాయతీలో వేరువేరుగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీలకు, ఆశా, ఐకేపీ మహిళలను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఐ గంగరాజు, తిమ్మాపూర్ గ్రామ కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు.



లక్షెట్టిపేట : మహిళల పోలీసులను సన్మానిస్తున్న పోలీసులు

నస్పూర్ : పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభినందనీయమని శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్ఐలు సంతోష్, లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.

తాండూర్ : మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని తాండూర్ సీఐ కుమారస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తంగళ్ళపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదారం ఎస్ఐ సౌజన్య తాండూర్ ఏఎస్ఐ సునీత, వాసవి క్లబ్ కార్యదర్శి కేసీజీఎఫ్ శ్రీకాంత్, కేశెట్టి వంశీ, జోన్ చైర్మన్ మేడి లావణ్య, వాసవి క్లబ్ అధ్యక్షుడు మైలారపు మధుసూదన్ కార్యదర్శి మణికృష్ణ, కోశాధికారి రాచకొండ మహేష్, సంతోష్, సిర్ప శ్రీకాంత్, కాసం భాస్కర్, ఊటూరి నరేష్, మైలారపు అక్షయ, రాచకొండ కల్పన, ఊటూరి భాగ్యలక్ష్మి, మౌనిక పాల్గొన్నారు.

శిశు మందిర్‌లో మహిళా దినోత్సవం

బెల్లంపల్లి పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ స్కూల్‌లో మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి పాల్గొన్నారు.

మందమర్రి : తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ల అర్పించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగేపు హనుమంతు, జిల్లా సహాయ కార్యదర్శి ఓదెలు మాట్లాడుతూ రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షుడు గంగరాజుల రామచందర్ జిల్లా కమిటీ సభ్యురాలు తోట కళావతి, ఓదక్క, లావణ్య కవిత, తిరుమలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ



మందమర్రి లో..

సమ్మయ్య, గుడికందుల సమ్మయ్య, సారయ్య, రవి, నాగరాజు పాల్గొన్నారు.

కాసిపేట : మండలంలోని పెద్దనపల్లి గ్రామ పంచాయతీలో మహిళా ఉద్యోగులకు ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, గ్రామస్తులు పాల్గొన్నారు. గట్రావ్ పల్లిలో ఆరు గ్రామాల మహిళల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యదర్శి తనూజా, నాయకులు సిడం గణపతి, పెందూర్ ప్రభాకర్, ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు. సోమగూడెం భరత్ కాలనీ గ్రామ పంచాయతీలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించి మాజీ ప్రజాప్రతినిధులతో పాటు మహిళా సిబ్బందికి శాలువాలతో సన్మానం చేశారు. మాజీ సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్, మాజీ ఎంపీటీసీ చుంచు మల్లమ్మ, మహిళలు పాల్గొన్నారు. అదేవింగా మండలంలోని దేవాపూర్‌లో సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో శ్రామిక మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి, ఐకేపీ మహిళా సంఘాల వీఓఏలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మెరుగు పద్మ, సామాజిక చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, ముఖ్య సలహాదారు మద్దివేని చిన్న భీమయ్య, బోగె పోశం, కొమ్ముల రజిత, స్థానిక మహిళలు పాల్గొన్నారు. మందమర్రి ఏరియాలోని కాసిపేట 1వ గనిపై మహిళా ఉద్యోగులకు గని మేనేజర్ భూ శంకరయ్య ఆధ్వర్యంలో నాయకులు, అధికారులు, ఉద్యోగులు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఐఎన్టీయూసీ కేంద్ర ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మణ్ దాస్, టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి బైరి శంకర్, ఎస్ఏ నిఖిల్, సంక్షేమాధికారి మీర్జా గౌస్, కాసిపేట-2 ఇన్‌క్లైన్ గనిపై మహిళా ఉద్యోగులకు గని మేనేజర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.



నస్పూర్‌లో..



తాండూర్‌లో..



జన్నారంలో..

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ఊరట

- ఏఐటీయూసీ అధ్యక్షుల సీతారామయ్యను కృతజ్ఞతలు



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ నాయకత్వం యాజమాన్యంతో మాట్లాడటంతో పాటు పలు అంశాలపై అంగీకరింపజేయడం రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు ఊరట లభించిందని రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో గల సింగరేణి భవన్‌లో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యతో పాటు పలువురు ఏఐటీయూసీ నాయకులను కలిసి ఈ సంధర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో రిటైర్డ్ కార్మికులకు సంబంధించి సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్న విశ్రాంత ఉద్యోగుల సీపీఆర్ఎంఎస్ కార్డు నుంచి నిమ్స్ టారీఫ్ ప్రకారం 40 శాతం కార్డ్ నిల్వ నుంచి కోత విధించే విధానం నిలిపివేయడం ఆనందంగా ఉందని తెలపారు. అదేవిధంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉంటున్నటువంటి సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికులకు నెల సరి మందులు ఇచ్చేందుకు యాజమాన్యంతో చర్చించడం దానికి యాజమాన్యం నుండి సానుకూలత వ్యక్తం కావడం ఊరట కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, సంయుక్త కార్యదర్శి సామంతుల నర్సింగ్‌రావు, గీస కనకయ్య తదితరులు ఉన్నారు.

బీసీల సంక్షేమానికి రూ.31 వేల కోట్ల కేటాయించాలి



నవతెలంగాణ-మంచిర్యాల

ఈ నెల 12వ తేదీన ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో బీసీల సంక్షేమానికి రూ.31 వేల కోట్ల బడ్జెట్‌ని కేటాయించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో మేము అధికారంలోకి వస్తే ఐదేళ్లలో బీసీల సంక్షేమానికి రూ.లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 16 నెలలు గడిచిన ఇచ్చిన హామీని విస్మరించిందని, ఐదేళ్లలో ప్రతి బడ్జెట్ సమావేశంలో రూ. 20వేల కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయిస్తే ఐదు సంవత్సరాలకు రూ.లక్ష కోట్ల బడ్జెట్ అవుతుందని అలా చేయకుండా గత బడ్జెట్ సమావేశంలో బీసీలకు తొమ్మిది వేల కోట్లు మాత్రమే కేటాయించారని, గత బడ్జెట్‌ను కలుపుకొని ఇప్పుడు జరిగే బడ్జెట్ సమావేశాల్లో బీసీల సంక్షేమానికి రూ.31 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీ సమాజమే ప్రభుత్వానికి అత్యధికంగా పన్నులు కట్టే సమాజం అని బీసీ సమాజం అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులో బీసీలకు రాష్ట్ర ప్రభుత్వము అన్యాయమే చేసిందని ఇప్పుడైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారము బడ్జెట్ కేటాయింపులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీలు అందరూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాసు, రాష్ట్ర కార్యదర్శి అక్కెల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీపతి రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు అంకం సతీష్, జిల్లా ప్రచార కార్యదర్శి కొత్తకొండ రమేష్ పాల్గొన్నారు.

అత్యాచారానికి పాల్పడ్డ నిందితునిపై కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-తాండూర్



జగిత్యాల జిల్లా రాయికాల్‌లో దళిత మహిళ అయిన ఆశ వర్కర్ పై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాజారాం డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా నిరసన చేపట్టారు. నిందితునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు రామగిరి వరలక్ష్మి, అక్క పెల్లి కమల, గట్టక్క, మొగిలి, కొండు వెంకట రమణారావు, దుర్గం నాన్సయ్య, కార్మికులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో రాజీమార్గాన కేసుల పరిష్కారం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీమార్గం ద్వారా సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా జడ్జ్ ఎంవీ రమేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని న్యాయస్థానం భవన సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యువరాజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ అనంతలక్ష్మితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా సివిల్, క్రిమినల్ కేసులతోపాటు ప్రీ లిటిగేషన్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో సివిల్ కేసులు, సైబర్ క్రైమ్, ఈ చలాన్, బ్యాంక్ పీఎల్సీతో కలిపి 7402 కేసులకు గాను 63,07,780 రూపాయల మొత్తాన్ని అపరాధ రుసుము రూపంలో వసూలు చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో మూడు బెంచ్ లతో పాటు సిరిపూర్ లో ఒక బెంచ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయండి



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి ప్రభావిత ప్రాంతాల వారి సౌలభ్యం కోసం ప్రతి మూడు నెలలకు ఒక మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులు ఇలియాజూద్దీన్ కోరారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకన్నృష్ణను కలిసి వినతి పత్రం అందజేశారు. సింగరేణి ఓపన్‌కాస్ట్ గనులతో పాటు స్థానిక సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ద్వారా వెలువడే దుమ్ముధూళి కారణంగా ప్రభావిత ప్రాంతాల ప్రజల శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఎస్టీపీపీ ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రభావిత ప్రాంత ప్రజల ఆరోగ్య స్థితిగతులు పరీక్షించి అవసరమైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. యూత్ కాంగ్రెస్ నాయకుల వినతిపై స్పందించిన ఎంపీ వంశీకృష్ణ ప్రభావిత ప్రాంత ప్రజల ఇబ్బందుల దృష్టితో సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి 3 నెలలకు ఒక మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసిన ఎటువంటి జబ్బులకైనా వైద్య సేవలు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవిడపు రవితేజ, మాయ తిరుపతి యాదవ్, రవి కిరణ్ యాదవ్, శిశిందర్ యాదవ్, మీసాల అశోక్, ప్యాగ చందు, రాయబారపు కిరణ్, తిరుమల్‌రెడ్డి, జావీద్ ఖాన్, బాణేష్, శశి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసిపేట సతీష్ కుమార్, కుర్మ సరేందర్, అనిల్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తాండూర్ : బెల్లంపల్లి డివిజన్ పరిధిలో ఆదివారం ఉదయం 09:00 గంటల నుండి 11:00 గంటల వరకు ఫుడ్ ప్రాసెసింగ్ సబస్టేషన్ పనుల వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈ రాజన్న తెలిపారు. శివాలయం బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, నెన్నల, వేమనపల్లి మండలములోని సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందిని ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

20 రోజుల ముందుగానే లక్ష్యాన్ని సాధించాం

నవతెలంగాణ-నస్పూర్



2024-25 ఆర్కే-6 గనికి నిర్దేశించిన ఉత్పత్తి వార్షిక లక్ష్యాన్ని 20 రోజుల ముందుగానే సాధించినట్లు గని మేనేజర్ ఇ తిరుపతి తెలిపారు. శనివారం ఆర్కే-6 మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్కే-6 గని గత ఐదు సంవత్సరాలుగా ఉత్పత్తిలో సింగరేణి భూగర్భగనుల్లో ముందంజలో ఉంటుందని తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి అవార్డు పొందుతున్నట్లు తెలిపారు. ఉత్పత్తిలో 2014 నుంచి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం 100 శాతం లక్ష్యాన్ని చేరుకుంటుందని, 2024-25లో ఇప్పటివరకు 106 శాతంతో ముందంజలో ఉన్నామని తెలిపారు. అలాగే ఈ సంవత్సరం ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా, రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి సాధించామని అన్నారు. 2019లో సేఫ్టీ వీక్ లో మొదటి బహుమతి అందుకున్నామని, 2019-20 లో కంపెనీ వ్యాప్తంగా ఎస్‌డిఎల్ పెర్ఫార్మెన్స్ అవార్డు పొందామని, 2020 గణతంత్ర వేడుకల్లో ఎస్‌డిఎల్ శకటం ప్రదర్శించినందుకు గాను కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందుకున్నామని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా అవార్డులు అందుకున్నందుకు గాను చైర్మన్ అండ్ డైరెక్టర్, జీఎం సేఫ్టీ నుండి ప్రశంసలు పొందామని తెలిపారు. ఈ గని ఏప్రిల్‌లో 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందన్నారు. ఈ గని ఆదర్శ గనిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి శ్రీనివాస్, ఇంజనీర్ శ్యామ్, సర్వేయర్ వర్మ, సెక్రటరీ సంగం సదానందం, సంక్షేమాధికారి సురేందర్ పాల్గొన్నారు.

భీమారంలో ఉచిత కుట్టుమిషన్ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-జైపూర్

భీమారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ఎస్ఐ శ్వేత కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గౌతమి మంచిర్యాల ఆధ్వర్యంలో పీఆర్‌సీ ఉష్కమల్ల పున్నం చందు సహకారంతో భీమారం మండల కేంద్రంలో మండల పరిధి మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. స్థానిక ఎస్ఐ శ్వేతతో పాటు ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులు, సమాజిక సేవా కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ ఉదయ్ కిరణ్, జెడీసీ ఎడ్ల శ్రీనివాస్, జీఎంటీ కోఆర్డినేటర్ చంద్రమోహన్, ఒద్దుల రాజేందర్, వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పొడేటి రవి, రాజ్‌కుమార్ నాయక్, ఉష్కమల్ల శ్రీనివాస్, రాపల్లి రాజన్న, చేకుర్తి సత్యనారాయణరెడ్డి, పెంద్రి శ్రీనివాస్



రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
ఆదివారం | మార్చి 09, 2025 | www.navatelangana.com

అనాధ బాలుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-భైంసా

మండలంలోని ఇలేగాం గ్రామానికి ఓ కుటుంబం వలసకు రాగా గత నెల 25న రజిని అనే మహిళ అనారోగ్యంతో మతి చెందిన విషయం తెలిసిందే. కడుపేదరాలు కావడంతో అంత్యక్రియలను గ్రామస్తులే జరిపించారు. దీంతో బాలుని అనాథగా మారాడు. గ్రామానికి చెందిన పుప్పాల దేవిదాస్ ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా విరాళాల రూపంలో రూ.31100 ప్రోగు చేసి బాలునికి అప్పగించారు. బాలుడిని అతని పెద్దమ్మ శారద అంకాపూర్‌కు తీసుకెళ్లారు. గ్రామానికి చెందిన నాయకులు ఉప్పు దత్తు, శంకర్, మాజీ సర్పంచ్ అమత్ సమక్షంలో బాలున్ని ఆమెకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు అనాథ బాలుని బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.



పదిలో వంద శాతం ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-నార్నూర్

పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలని సీసీ జాదవ్ వసంత్ రావ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోనీ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించారు. విద్యార్థులు వార్షిక పరీక్షలో భయ పడకుండా మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఇందులో ఏటీడీడబ్ల్యూఓ క్రాంతి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విట్టల్, పీడీ విశ్వనాథ్, ఉపాద్యాయ సిబ్బంది నీలయ్య, రాజేశ్వర్ రాథోడ్, వసంతరావ్, సూరత్ సింగ్, శంకర్, ప్రకాష్, రాజశేఖర్, పండిత్ సింగ్, గంగా, రాజ్యలక్ష్మి, విజయ, వార్డెన్ వనిత ఉన్నారు.



మహిళ జడ్జీలకు సన్మానం



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి.రాధిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవిష్యను శాలువాతో కప్పి భరతమాత ఫోటోను జడ్జిలకు అందజేసి ఘనంగా సన్మానించారు. మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి రాధిక మాట్లడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఇందులో న్యాయవాద పరిషత్ ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షుడు గంగాధర్, రమణ, వి. మధుకర్, రాజు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి



నవతెలంగాణ-సారంగాపూర్

ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డీపీఓ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని చించోలి(బి) గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా డ్వాక్రా మహిళల సంఘాల సహకారంతో స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను నివారించాలన్నారు. గ్రామాల్లో చిన్న ఫంక్షన్ జరిపినా ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు బ్యాగులు వంటివి వాడకుండా గ్రామంలోని స్టీల్ బ్యాంక్‌ను సద్వినియోగం చేసికొని ప్లాస్టిక్‌ని నిషేధించాలని సూచించారు. అంతకు ముందు జీపీ మహిళా కార్మికులను, అంగన్వాడీ టీచర్లను, మహిళా సంఘాల సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అజీజ్ ఖాన్ మహిళా సంఘా సభ్యులు గ్రామస్తులు రమేష్, శంకర్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

మండలం భాగ్యనగర్ గ్రామానికి చెందిన పొద్దుటూరి చంద్రశేఖర్ రెడ్డి తల్లి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మాజీమంత్రి శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మురళీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి, రాజేందర్, పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, పాకాల రామచందర్, శ్రీకాంత్ యాదవ్, అనుమల భాస్కర్ ఉన్నారు.

ఐదు గంటల్లో నగదు దొంగ అరెస్ట్

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామంలో నగదు దొంగతనం చేసిన వ్యక్తిని పోలీసులు ఐదు గంటల్లోనే పట్టుకుని నగదు స్వాధీనం చేసుకున్నారు. ఏఎస్పీ రాజేశ్ మీనా వివరాల ప్రకారం గ్రామంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో సాకటి యాదవ్ రూ.96 వేలు దొంగతనం చేసి పారియాడు. బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి ఐదు గంటల్లోనే పట్టుకోవడం జరిగిందని ఏఎస్పీ పేర్కొన్నారు.

లక్క సేకరణతో జీవనోపాధి

నవతెలంగాణ-తాంసి

లక్క సేకరణతో మంచి జీవనోపాధి లభిస్తుందని ఎఫ్ఆర్ఓ గులాబ్ సింగ్ అన్నారు. శనివారం భీంపూర్ మండలంలోని అర్లి(టి) రైతు వేదికలో అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో లక్క సేకరణపై శిక్షణ సదస్సు నిర్వహించారు. మధ్యప్రదేశ్ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్ లక్క సేకరణపై శిక్షణ ఇచ్చి వేసవి కాలంలో లక్క సేకరణ మంచి జీవనోపాధి లభిస్తుందని అన్నారు. ఇందులో ఎఫ్ఎస్ఓ మోపతిరావు, ఎఫ్‌టీఓలు రామేశ్వర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండల విద్యా వనరుల కేంద్రం ప్రారంభించిన డీఈఓ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మావల మండల నూతన విద్యా వరరుల కేంద్రం కేంద్రాన్ని శనివారం డీఈవో ప్రణీత ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజు కేంద్రం ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహిళా ఎందులోనూ తక్కువ కాదని అన్నింటా పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. ఇందులో ఎంఈఓ సరోజ, స్పెషల్ ఆఫీసర్ రాజలింగు, ఎంపీడీఓ శంకర్, సెక్టోరియాల్ ఆఫీసర్ నారాయణ, తహశీల్దార్ వేణు, తెలంగాణ కిసాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, సీసీఓ రమేష్, సీఆర్పీ శంకర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్పీకి వీడ్కోలు పలికిన ఉత్సవ సమితి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ నుండి కరీంనగర్‌కు బదిలీ పై వెళ్తున్న ఎస్పీ గౌస్ ఆలంను సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో వీడుకోలు పలికారు. శనివారం ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి గణపతి ప్రతిమ గల జ్ఞాపికను అందించారు. ఇందులో సమితి కోశాధికారి పడకంటి సూర్యకాంత్, కార్య నిర్వాహక కార్యదర్శి కందుల రవీందర్, సభ్యులు సుభాష్, నర్సింలు, కిషన్ రావు పాల్గొన్నారు.

విశ్రాంతి గది నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్మల్ అటవీశాఖ కార్యాలయంలో లేడీస్ రెస్ట్ రూం నిర్మాణ పనులను సీసీఎఫ్ శరానంద్ శనివారం భూమి పూజ చేశారు. మహిళా దినోత్సవం కావడంతో మహిళా ఉద్యోగులు సిబ్బందికి సన్మానించారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఇందులో నాగిని భాను, ఎఫ్డారీ రామకష్ణ, గోపాలరావు, ఏఎస్ఆర్ నజీర్ ఖాన్, సంతోష్ కుమార్ ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మావల మండల కేంద్రంలోని కుమురంభీం కాలనీలోనే ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం, ఆదివాసి అస్తిత్వ పోరు గర్జన సభను ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఇన్‌చార్జి ఆత్రం సుగుణ, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రాణి దుర్గావతి, సావిత్రి బాయి పూలే, చాకలి ఐలమ్మ, రమాబాయి అంబేద్కర్, గౌరి లంకేశ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. ముందుగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ మహిళల సాధికారితకు ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళలను ప్రోత్సహిస్తూ మహిళ సంక్షేమం కోసం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేశ్, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక , ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఉయికా ఇందిర, డివిజన్ అధ్యక్షురాలు సోయం లలిత బాయి, ఉపాధ్యక్షులు ఆత్రం గణపతి, వెడమ ముకుంద రావు, మావల మండల అధ్యక్షులు తోడసం ప్రకాష్,సంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు లత, ఆదిలాబాద్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు,అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సామ రూపెష్ రెడ్డి, జైనత్ మండలాధ్యక్షుడు రాకేష్,టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, ఫేరోజ్, పెద్ద ఎత్తు ఆదివాసులు పాల్గొన్నారు .

నస్పూర్ : శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో సీఈఆర్ క్లబ్‌లో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏరియా జీఎం శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు ఉమారాణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రతిజ్ఞతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకలను శ్రీరాంపూర్ యాజమాన్య అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. మహిళలు పురుషోత్తం సమానంగా అన్ని రంగాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. అలాగే సింగరేణిలో కూడా రాణించడం గొప్ప విషయమని పేర్కొన్నారు.

ఆర్కే 7 గనిలో...

సిరంపూర్ ఏరియాలోని ఆర్కే సెవెన్ గనిలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏరియా జీఎం శ్రీనివాస్ పాల్గొని మహిళా ఉద్యోగులతో కేక్ కట్ చేయించారు. మహిళలు పురుషులతో పాటు గనిలో ఉత్పత్తికి తోడ్పడుతున్నారని, ఈ ఆర్థిక సంవత్సరం 100 శాతం ఉత్పత్తికి సమిష్టి కషితో పనిచేయాలన్నారు. ఇందులో ఆర్కే7 గ్రూప్ ఏజెంట్ రాజేందర్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కిషన్ రావు, గ్రూప్ ఇంజనీర్ రవిచరణ్, గని మేనేజర్ తిరుపతి పాల్గొన్నారు.

విశ్వశాంతి హై స్కూల్‌లో...

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విశ్వశాంతి హై స్కూల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ జహీదా బేగం, రమేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశంలోని అత్యున్నత స్థాయికి ఎదుగుతున్నారని పేర్కొన్నారు.



సిరికొండ : మండలంలోని పోచంపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని లచింపూర్(కే) గ్రామంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పోచంపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ జాదవ్ ఆనంద్ రావ్ 100 రోజులు పని పూర్తి చేసుకున్న మహిళ ఉపాధి హామీ కూలీలతో కేక్ కట్ చేసి తినిపించారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : ఎస్టీయూటీఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు పలు క్రీడా పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన వారికి జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు చేతులమీదుగా శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు ఎస్. భూమన్న యాదవ్ , ప్రధాన కార్యదర్శి జె. లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్, జిల్లా హెడ్ క్వార్టర్ సెక్రెటరీ బి. వెంకటేశ్వరరావు, నిర్మల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, గ్రామీణ ప్రధాన కార్యదర్శి తాళ్ల రవి, మహిళా బాధ్యులు శ్రీదేవి, మీనా కుమారి, కే.సుజాత, హేమలత, సౌజన్య, ప్రధానోపాధ్యాయురాలు నీరజారాణి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్ వీణ, నవిత, తదితర మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీసీ సంఘ భవనంలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫోటో వీడియో గ్రఫీ రంగంలో రాణిస్తున్నటువంటి మహిళలతో కేక్ కట్ చేయించారు. అనంతరం వారికి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళ సభ్యులను శాలువాలతో మేమేంటోలతో ఘనంగా సన్మానించారు. ఇందులో అసోసియేషన్ అధ్యక్షులు దొడ అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మరికంటి మహేష్, గౌరవ అధ్యక్షులు మురళీధర్, గౌరవ సలహాదారు అనిల్ ప్రధాన కార్యదర్శి, హరికష్ణ, కోశాధికారి సంతోష్, ప్రవీణ్, ఫోటోగ్రాఫర్, రఘునాథ్, ప్రహల్లాద్, నందు, జనార్దన్, నరేష్ ,ఆది, అఖిలేష్, దిలీప్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో...

పీఆర్టీయూ టీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పీఆర్టీయూ భవనంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. డీఈఓ ప్రణీత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వివరించలేదన్నారు. విద్యాలయంలో మహిళా ఉపాధ్యాయుల అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి అన్నారు. ఆడపిల్ల చక్కగా చదువుకునే విధంగా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వేడకల్లో భాగంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొమ్ము కష్ణ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహస్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు డి గోవర్ధన్, రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు జ్యోత్స్న, జయశ్రీ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమారాణి, మంజూష, రాష్ట్ర కార్యదర్శి సునీత జిల్లా ఉపాధ్యక్షురాలు కష్ణవేణి, జిల్లా కార్యదర్శి అరుణ, వివిధ మండల బాధ్యులు సరిత, కవిత, వాణి, అరుణ, సంధ్యారాణి, సువర్ణ మహిళా ఉపాధ్యాయులను పాల్గొన్నారు.

ఐత్వారం ముచ్చట్ల ఆధ్వర్యంలో...

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐత్వారం ముచ్చట్లు వారి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాబందం వారు పాల్గొని మహిళలకు సంబంధించిన పాటలను పాడి ఎంతో చైతన్యాన్ని ఉత్సాహాన్ని నింపారు. బరంపూర్ ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యూష అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అథిక్ బేగం మహిళలకు ఉండే సాధకబాధకాల గురించి తెలియజేశారు. విశిష్ఠ అతిథులుగా ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఇందూజ, దిలావర్పూర్ తహసీల్దార్ స్వాతి, ప్రముఖ కవి రచయిత సామాజికవేత్త ఉదారి నారాయణ, కవులు త్రివేణి నారాయణ గౌడ్, బాబన్న పాల్గొన్నారు. పలువురు కవులు తమ కవితలను చదివి వినిపించారు. అనంతరం మహిళలకు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఇందులో రేఖ, సంతోషిని, సోనీ, సౌజన్య, పూనం, భువన, చంద్రకాంత్, నరేష్, రిజ్వాన్, ఇందిరా, బోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో...

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య పాల్గొన్నారు. ఆర్టీసీ బస్సులో రెగ్యులర్ ప్రయాణించే మహిళ ప్రయాణికులకు శాలువతో సత్కరించారు. ఆర్టీసీ మహిళా ఉద్యోగులకు ఆట పోటీలు నిర్వహించగా ఆటలో ప్రతిభ కనబరిచిన మహిళ ఉద్యోగులకు డిపో మేనేజర్ కల్పన చేతుల మీదగా బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సొలోమాన్, డీప్యూటీ రీజినల్ మేనేజర్ , ఆర్టీసీ మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్ : నర్సాపూర్(జి) మండలం రాంపూర్ గ్రామ పంచాయతీ నసీరాబాద్ గ్రామంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎల్లమ్మ ఆలయం వద్ద కందకాలు తవ్వుతున్న మహిళలతో గ్రామీణ ఉపాధి హామీ అధికారులు కేక్ కట్ చేయించి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జగన్, ఈసీ అనిల్, టీఏలు కొప్పుల రవీందర్, సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్ మహమ్మద్, ఉపాధిహామీ మహిళలు పాల్గొన్నారు.

ముధోల్ : మండలంలోని శిశు మందీర్, రభింద్ర, అక్షర, ఫ్యూచర్ కాన్సెప్ట్, భాష్యం, శ్రీవిద్య ఉన్నత పాఠశాలతో పాటు గ్రామపంచాయితీ, పోలీస్టేషన్, ప్రభుత్వ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను, పోలీస్టేషన్‌లో డబ్ల్యూపీసీలను, జీపీలో మహిళ పారిశుద్ధ్య కార్మికులను, ఏపీఓ శిరీషారెడ్డిని, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలను ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో శివకుమార్ మాట్లాడుతూ స్త్రీ సృష్టికి మూలమని, స్త్రీ లేకపోతే జననం లేదని అన్నారు. ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించాలని, అది మన సంప్రదాయం అన్నారు. ఇందులో సీఐ మల్లేష్, ఎస్సై సంజీవ్, ఈఓ అన్వర్, కరెస్పాండెంట్ రాజేందర్ ప్రిన్సిపాల్ సాయినాథ్, ప్రవీణ్‌కుమార్, మాధవ్‌రావు, సుభాష్, సారథిరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





కక్షిదారులు ప్రశాంత జీవనం సాగించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకొని కక్షిదారులు ప్రశాంత జీవనం సాగించాలని న్యాయమూర్తి శివరాం ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో డీఎల్ఎస్ఏ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. రాజీ కుదురుచుకున్న పలు కేసులను పరిష్కరించి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ఏండ్లుగా కోర్టుల చుట్టు తిరుగుతూ కక్షిదారులు సమయాన్ని వథా చేసుకోవద్దనే ఉద్దేశ్యంతో లోక్‌అదాలత్‌లను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్ కేసులను ఇరు వర్గాల సమ్మతంతో పరిష్కరిస్తామన్నారు. లోక్ అదాలత్‌తో పరిష్కారమైన కేసులకు అప్పీల్ అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, న్యాయమూర్తులు ప్రమీల జైన్, కలిందే తులసీ దుర్గారాణి, హుస్సేన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రాల నగేష్, డీఎస్పీ జీవన్ రెడ్డి ఉన్నారు.



డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం...

డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులను శాలువతో సత్కరించి సేవలను కొనియాడారు. మహిళలను గౌరవించడం మన సాంప్రదాయమని ప్రతి ఒక్కరు వారికి దక్కల్సిన గౌరవం ఇవ్వాలని న్యాయమూర్తి శివరాం ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, న్యాయమూర్తులు ప్రమీల జైన్, కలిందే తులసీ దుర్గారాణి, హుస్సేన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రాల నగేష, కోర్టు మహిళ సిబ్బంది ఉన్నారు.

మైనర్ దొంగలు అరెస్ట్ వాహనాలు స్వాధీనం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలో బైక్‌లతో పాటు నేరడిగొండ, ఇచ్చోడ ఆలయాల్లో దొంగతనాలను పాల్పడిన ఇద్దరు మైనర్లను పోలీసులు పట్టుకొని వారి నుంచి ఏడు బైక్లను స్వాధీనం చేసుకున్నారు. శనివారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ జీవన్ రెడ్డి వివరాలను తెలియజేశారు. నిర్మల్ కేంద్రంగా ఉంటూ ఆరు నెలలకు ఒకసారి ఆదిలాబాద్‌కు వస్తూ దొంగతనాలు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. సోమవారం ఉదయం వన్, టూటౌన్ సీఐలు సునీల్ కుమార్, కరుణాకర్‌రావ్, రూరల్ సీఐ ఫణిధర్, జైనథ్ సీఐ సాయినాథ్ లాండసాంగ్వీ ఎక్స్ రోడ్డు వద్ద సమచారం మేరకు తనిఖీలు చేయగా అనుమానస్పదంగా ఇద్దరు మైనర్‌లు ద్విచక్ర వాహనంపై వెళ్తుంటే పట్టుకోవడం జరిగిందన్నారు. విచారించగా పట్టణంలో ఏడు బైక్‌లు దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారన్నారు. వారి నుంచి రెండు బైక్‌లను స్వాధీనం చేసుకోగా మరో ఐదు బైక్ లు ఏరోడ్రమ్ వద్ద ఉంచడంతో వాటిని సైతం స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరితో పాటు పెను చౌహన్, మరో మైనార్ బాలుడు మొత్తం నలుగురు దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తెలిందన్నారు. చాకచక్యంగా వీరిని పట్టుకున్న పోలీసులను డీఎస్పీ అభినందించారు. కాగా వన్‌టౌన్ పరిధిలోని ఐదు, టూటౌన్ పరిధిలో ఒకటి, మావల పరిధిలో ఒక బైక్‌లు దొంగతనం చేశారని వెల్లడించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
ఆదివారం | మార్చి 09, 2025 | www.navatelangana.com

మహిళలు రాజకీయాల్లో రాణించాలి

• మాజీ జెడ్పీటీసీ చంద్రకళ, సిరికొండ

నవతెలంగాణ-సిరికొండ



మహిళలు ఇంటికే పరిమితం కాకుండా రాజకీయాల్లో రాణించాలని మాజీ జెడ్పీటీసీ చంద్రకళ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, మాట్లాడారు. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళ సంఘాల ద్వారా చేయూత అందిస్తుందని మహిళలు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదిగేందుకు పట్టుదలతో ముందుకుకెళ్ళాలని అన్నారు. మహిళ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి. సమాజ సేవలో కూడా మహిళలు ముందుండాలి.

స్త్రీని గౌరవించే చోట అభివృద్ధి

• బానోత్ యశోద బాయి, వార్డెన్ ఉట్నూర్ ఆశ్రమ పాఠశాల(బాలురు)

నవతెలంగాణ-ఉట్నూర్



సమాజంలో స్త్రీ ఎక్కడ గౌరవింపబడుతుందో అక్కడ అభివృద్ధి ఉంటుందని ఉట్నూర్ ఆశ్రమ పాఠశాల(బాలుర) వార్డెన్ బానోత్ యశోదబాయి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ స్త్రీలు నేడు అన్ని రంగాల్లో ముందున్నరన్నారు. ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే ముందు ఆరోగ్యంగా ఉండాలన్నారు. అందుకోసం నిత్యం పౌష్టికారం తీసుకోవాలని సూచించారు. ప్రతి పురుషుడి విజయం వెనుక స్త్రీ ఉంటుందని తన విజయం వెనుక తల్లి, భార్య కుమార్తె ఉన్నారని వివరించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జయశీల ప్రధానోపాధ్యాయురాలు,రాంనగర్ ప్రభుత్వ పాఠశాల

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత కాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎందరో మహిళలు ఎన్నో రంగాల్లో రాణిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. మహిళలు స్వశక్తితో ఉంటేనే ధైర్యంగా ఉంటారు. ముఖ్యంగా విద్య నేర్చుకోవడం చాలా అసరమన్నారు.

మహిళలు మనోధైర్యం పెంచుకోవాలి

• మునిగెల స్వర్ణలత, ఆర్టీసీ కండక్టర్

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



మహిళలు చిన్న చిన్న విషయాలకు కుంగిపోవొద్దని, మనోధైర్యంతో పోరాటం చేయాలన్నారు. ప్రస్తుతం విద్యారంగంలో అమ్మాయిలే ముందు వరుసలో ఉంటున్నారు. ఏ పోటీ పరీక్షలలో చూసినా అమ్మాయిలు రికార్డులు సృష్టిస్తున్నారు. ఆ బిడ్డల తల్లిదండ్రులు, వారి చదువుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. బిడ్డ చదువు ఆ ఇంటికి వెలుగులాంటిదన్నారు.

అన్నింట్లో మహిళ సాధికారత పెరగాలి

• జాదవ్ జ్యోత్స్నదేవి, ఫారెస్ట్ బీట్ అధికారి మావల

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్



అన్నింట్లో మహిళ సాధికారత పెరగాలని అపుడే మహిళ గౌరవింప బడుతుందని మావల ఫారెస్ట్ బీట్ అధికారి జాదవ్ జ్యోత్స్న అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అటవీ రంగంలో పని చేయడం కత్తి మీద సాము లాంటిదని తెలిపారు. కష్టమైన ఇష్టంతో పని చేయాలి. అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, మొక్కలను పెంచడం, నర్సరీలను పెంచటం వీధుల్లో భాగం నేను చేసే ఉద్యోగం భావి తరాలకు ఎంతో మేలు చేస్తుంది.

ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



ప్రతి రంగంలో మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని ఎంఈఓ ఎ.సరోజ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు గౌరవించబడితే రాష్ట్రం దేశం సమాజం ముందుకు వెళుతుంది. మహిళలు అన్ని రంగాల్లో ఎలాంటి ఆటంకాలనైనా అధిగమించి, మహిళల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కష్టపడకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి.

మహిళలు ఆపదలో షీ టీమ్‌ను ఆశ్రయించాలి

• డి.సుగుణ, షీటీం కానిస్టేబుల్

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



మహిళలు, విద్యార్థినులు ఆపదలో ఉన్నప్పుడు షీ టీమ్‌ను ఆశ్ర యించాలని షీటీం కానిస్టేబుల్ డి.సుగుణ అన్నారు. ప్రభుత్వం ఆడ పిల్లలపై జరిగే వివిధ అకృత్యాలపై అనేక కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇన్ని చట్టాలున్న ఇంకను మహిళలపై మానవ మృగాలు అఘాయిత్యాలకు పాల్పడటం మనం నిత్యం చూస్తూనే ఉన్నామన్నారు. అలాంటి వారిపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసులను పరిష్కరిస్తున్నారు. వారిపై శిక్ష పడేటట్లు, బాధితులకు న్యాయం జరిగే వరకు పోలీసు వ్యవస్థ పకడ్బందీగా చర్యలు తీసుకుంటోంది. దాంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలపై జరిగే లైంగిక వేధింపులపై ప్రభుత్వ వివిధ హెల్ప్ లైన్ లు డయల్ 100, 1098, సఖీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

• డా.అనురాధ, దంతన్‌పల్లి మెడికల్ ఆఫీసర్

నవతెలంగాణ-ఉట్నూర్




మహిళలు ప్రతి రోజులు ఇంటి సమస్యలతో అనారోగ్యం బారిన పడుతున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు, కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. అందుకే ప్రతి మహిళ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి. మహిళలు తమ హక్కులను తెలుసుకోవాలని చెబుతూనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభకాంక్షలు తెలిపారు.

విద్యతోనే మహిళలకు అభివృద్ధి సాధ్యం

• ఎ. స్రవంతి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, జామ్

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే తప్పనిసరిగా ఉన్నత చదువులు అవసరమని నిర్మల్ రేంజ్, జామ్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎ.స్రవంతి అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మహిళలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. మహిళల గౌరవ మర్యాదలివ్వాలన్నారు. ఆడపిల్ల భారం కాదు బాధ్యతగా సమాజంలో మేటి మహిళాగా ఉంటుంది.

మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి

• ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా



నవతెలంగాణ-ఉట్నూర్

మహిళలు ఇంటికే పరిమితం అనేది కాకుండా సమాజంలో ముందుకు వచ్చి ప్రతి రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలనీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవ తెలంగాణతో మాట్లాడారు. ప్రస్తుతం మహిళలు పోటీ ప్రపంచంలో అన్నింటిలోనూ అందరితోనూ పోటీపడేలా ఎదగాలన్నారు. గృహిణిగా ఇంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూనే, ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం ప్రధాన కర్తవ్యంగా పెట్టుకోవడం ద్వారా లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. ప్రతి ఒక మహిళల తప్పకుండా చదువును కొనసాగించాలన్నారు. జాబ్ మేళాలో ఎంతో మంది మహిళలకు జాబ్ ఇచ్చి వారి కుటుంబానికి అదుకున్నమన్నారు. గిరిజనులకు ఐటీడీఏ ద్వారా రెండు సంవత్సరాల్లో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు. భర్త మృతి చెందిన వారి భార్యలకు ప్రయివేట్ కంపెనీలో జాబ్స్ ఇప్పించామన్నారు. బ్యాంకు లోన్, యూనిట్స్‌లకు మహిళలకు అన్ని విధాలుగా మద్దతు చేస్తున్నామన్నారు. ఉద్యోగం బాధ్యతగా చేయాలి. నేను అమ్మ నాన్న, భర్త ప్రోత్సహంతోనే ఈ ఉద్యోగం సాధించాను. ప్రస్తుతం నేను చేస్తున్న ఉద్యోగం హోదాల కాకుండా బాధ్యతగా నలుగురికీ సాయం చేయాలనేదే నా లక్ష్యం. నేను ఐటీడీఏ పీఓగా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తున్నామన్నారు. మహిళలకు కుటుంబంలో అమ్మ, నాన్న భర్త, ఆత్మ లాంటి వారు అందరూ సహాయ సహకారాలు ఉండాలన్నారు. అప్పుడే మహిళా సమాజంలో తలెత్తి ఉద్యోగం చేస్తుందన్నారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో పాటు గ్రీవెన్స్‌లో ఇచ్చే దరఖాస్తుదారుల సమస్యలను కూడా పరిష్కారం అయ్యే విధంగా ముందుకు సాగుతున్నా మన్నారు. మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభకాంక్షలు తెలిపారు.

మా నాన్న ఆశీస్సులే నా విజయానికి నాంది



• ఆడే శ్రీలత, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ఆదిలాబాద్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఏదైనా ఒక మంచి గోల్ ఏర్పరచుకొని లక్ష్యాన్ని సాధించాలని ఆదిలాబాద్ డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ఆడే శ్రీలత పేర్కొన్నారు. లక్ష్యాన్ని ఛేదించే సమయంలో ఎన్నో ఆటంకాలు ఎదురవుతాయని, వాటికి తలవంచకుండా ముందుకు సాగాలని అప్పుడే మన లక్ష్యాన్ని చేరుకుంటామని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకుని స్త్రీలకు శుభాకాంక్షలు తెలిపి నవతెలంగాణతో మాట్లాడారు. డాక్టర్ అవ్వాలని అనుకున్న కానీ పరిస్థితుల దృష్ట్యా బీ.ఫార్మసీ కోర్స్ ఎంచుకొని ప్రస్తుతం ఈ ఉద్యోగం చేస్తున్నాను. మా తండ్రి లేని సమయంలో మా ఇంటి కుటుంబ సభ్యులు చాలా సపోర్ట్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 2011లో ఉద్యోగ రంగంలో అడుగుపెట్టాను. 2018లో డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌గా ప్రమోషన్ పొందాను. హైదరాబాద్ కేంద్రంగా ఐదు సంవత్సరాలు పనిచేశాను. అప్పుడు అంతగా సంతృప్తి లేదు. 2022 డిసెంబర్ లో మల్టి జోన్ కింద ఆదిలాబాద్ జిల్లాకు రావడం జరిగింది. ప్రస్తుతం సొంత జిల్లాలో ఉద్యోగం చేయడం అంటే చాలా సంతోషంగా ఉంది. మహిళలు ఏదైనా రంగంలో రాణిస్తూ ముందుకు సాగాలి. హార్డ్ వర్క్ చేయాలి. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలుగుతాం.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి

• విమల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, వాయిపేట్ సెక్టార్



నవతెలంగాణ-సిరికొండ

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, మహిళ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విమల అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యుగంలో ప్రతి మహిళ ధైర్యంగా నిలబడి ధైర్య సాహసాలతో జీవనం గడపాలని అన్నారు. అప్పుడే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. మహిళలు విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో సమానంగా ఉండేందుకు కృషి చేయాలని అన్నారు. సమాజంలో మనం తక్కువ కాదని నిరూపించేందుకు పనిచేయాలన్నారు. ఎంతో మంది మహిళల త్యాగాలు గుర్తు చేసుకొని, వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు తమ ఆడబిడ్డలను ఉన్నతమైన చదువులు చదివించేందుకు కష్టపడాలని అన్నారు. చిన్న వయసులోనే పెండ్లిలు చేయద్దని సూచించారు. విద్యార్థినులు చదువులో రాణించాలన్నారు. అనుకున్న లక్ష్యంగా కష్టపడి చదవాలని సూచించారు. పట్టుదలతో కష్టపడితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని తెలిపారు.

మహిళలు చదువులో ముందుకెళ్లాలి



• రాథోడ్ జ్యోతి, ఎఫ్‌బీఓ ధనోర(బి)

నవతెలంగాణ-బోథ్

పురుష్యాధికత గల మన సమాజంలో మహిళలు ఉన్నత చదువులు చదవాలి. స్త్రీలు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తమ కాళ్లపై స్థిర పడాలి. చదువుతో పాటు రాజకీయ, ఉపాధి పరంగా సామాజికపరంగా రాణించాలి. స్త్రీలకు పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించాలి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చిన వరకట్న నిషేధం సమాజంలో అమలు కావడం లేదు. ఈ వరకట్న పిశాచికి నేటికిని ఆడ పిల్లను తమ కడుపులోనే బయట ప్రపంచానికి రాకుండా విచ్ఛినం చేస్తున్నారు. వివిధ కంపెనీల వస్తువుల కేవలం ప్రచారానికి ఆడ పిల్లను కీలు బొమ్మలుగా వాడుతున్నారు. దీనిని అరికట్టాలి. మహిళలు ఆపదలో ఉన్నప్పుడు వివిధ హెల్ప్ లైన్‌లను ఉపయోగించుకోవాలి. గాంధీజీ కలలు కన్న ఒక స్త్రీ అర్ధరాత్రి ఒంటరిగా సురక్షితంగా వెళ్లినప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లు ఆయన సాకారం నెరవేరాలని కోరుకుందాం..

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

• డా. స్రవంతి, చిన్నపిల్లల వైద్య నిపుణురాలు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



మహిళలు ప్రతి రోజు ఇంటి పనులతో పాటు సమస్యలతో అనారోగ్యాల బారిన పడుతున్నారు. మహిళలు ఆర్యోగంగా ఉంటేనే ఇల్లు, కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. నేడు 70 శాతం మంది మహిళలకు రక్తహీనత ఉంది. అది చాలా వరకు పౌష్టికమైన ఆహారం తీసుకోకపోవడం వల్ల ఏర్పడుతుంది. అందుకే ప్రతీ మహిళ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి, ఒక మహిళా ఆరోగ్యంగా ఉంటే ఒక కుటుంబం, సమాజం, దేశం ఆరోగ్యంగా ఉంటుంది. మహిళలు తమ హక్కులు తెలుసుకోవాలి. ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవం శుభాకాంక్షలు

మగ, ఆడ పిల్లలను సమానంగా చూడాలి

• అపర్ణ, హెడ్ నర్స్, జనరల్ ఆస్పత్రి నిర్మల్

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



ప్రతి ఆడపిల్ల ఉన్నత చదువులు చదివితేనే సమాజంలో గౌరవం ఉంటుంది. ప్రభుత్వం మహిళల అభ్యున్నతి, సాధికారతకు చిత్తశుద్ధితో పనిచేస్తోంది. తల్లిదండ్రులు మగ, ఆడపిల్లలను సమానంగా చూడాలి. మహిళలు ఆడపిల్లలు అన్ని రంగాల్లో పాల్గొనాలి. వారి ఆలోచనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వారి పదోన్నతిలో ఆటంకం కలుగకూడదు, వారి ఆరోగ్యానికి ప్రాముఖ్యతను ఇవ్వాలి. ఈ విధంగా ప్రతి మహిళ స్ఫూర్తితో ముందుకు అడుగు వేయాలి. అప్పుడే కుల, జాతి, లింగ వివక్ష లేని నవ సమాజం సాధ్యమవుతుంది.

అన్ని రంగాల్లో మహిళలు సత్త చాటుతున్నారు

• దామెర్ల ప్రమీల, జూనియర్ అసిస్టెంట్

నవతెలంగాణ-బోథ్



మహిళలు అన్ని రంగాలలో సత్తా చాటుతున్నారని సొనాల ఎంపీడీఓ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ దామెర్ల ప్రమీల అన్నారు. ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ మహిళ జీవితమంటేనే చదువు, వృత్తి, వివాహం స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. మహిళల అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, పలు రంగాల్లో సాధించిన విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక జీవితంలో తల్లి మొదటి గురువు అని తల్లి ద్వారానే ప్రతి ఒక్కరూ ప్రపంచంలో పరిచయమవుతారని తెలిపారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ ఏదైనా సాధించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యోగం బాధ్యతలను మరింత పెంచింది

• గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష

నవతెలంగాణ-బోథ్



మహిళలు ఇంటికి పరిమితం అనేది ఒకప్పటి నినాదం అని ధన్నూర్(బి) గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. ప్రస్తుతం మహిళలు పోటీ ప్రపంచంలో అన్నింటిలోనూ అందరితోనూ పోటీపడేలా ఎదగాలని సూచించారు. గృహిణిగా ఇంటి బాధ్యతలు సమర్ధవంతంగానే నిర్వర్తిస్తు అందరితో పోటీ పడేలా ఎదగాలన్నారు.

మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలి

• డా:చిత్రలత రెడ్డిమల్ల, నేత్ర వైద్య సహాయకురాలు

నవతెలంగాణ-ఖానాపూర్



మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని డా:చిత్రలత రెడ్డిమల్ల అన్నారు. అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. తమ చదువుకు తగ్గట్టుగా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, తమ కుటుంబ పోషణకు, తమ వంతు కృషి చేయాలన్నారు. ధైర్యంగా ముందుకు సాగితే సమాజంలో చట్టం, రాజ్యాంగం, ఎల్లప్పుడూ మహిళలకు అండగా ఉంటుంది. ఎప్పటికప్పుడు సమాజం పోకడలు తెలుసుకొని, భర్త, కుటుంబం, సహకారంతో ముందుకు పోతే, మహిళలు సాధించలేనిదంటూ ఏమీ లేదు. మహిళ విజయానికి ఆకాశమే హద్దుగా ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వాలు మహిళలను ఆదుకునేందుకు మరిన్ని ఆర్థిక, సంక్షేమ పథకాలను అందించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులు, ఉద్యోగిని అనే పథకం ద్వారా ఆర్థికంగా ఊతమిస్తే, మరిన్ని విజయాలు సాధించవచ్చు.

ప్రతి మహిళకు ఆర్థిక స్వతంత్రం అవసరం

• ప్రసన్న లక్ష్మి జూనియర్ లెక్చరర్



నవతెలంగాణ-ఖానాపూర్

ప్రతి మహిళకు ఆర్థిక స్వతంత్రం అవసరమని జూనియర్ లెక్చరర్ ప్రసన్న లక్ష్మి అన్నారు. మహిళలకు సాధికారతకు ప్రభుత్వం ప్రోత్సహించాలని అన్నారు. కష్టపడి చదివితే మహిళలు ఏదైనా సాధించగలుగుతారని, క్రమశిక్షణతో కూడిన చదువు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తుందని ఆమె చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలిపారు. తాను ఇటీవలే జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించానని అన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

• సుజాతారెడ్డి, తహసీల్దార్, ఖానాపూర్

నవతెలంగాణ-ఖానాపూర్



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఖానాపూర్ తహసీల్దార్ సుజాతారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి భవిష్యత్తు కోసం మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. చదువుల్లో ర్యాంకులు సాధించడంలో పాటు బాలికలు ఆత్మస్థైర్యం పెంచుకోవాలన్నారు. అప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని , వారు అనుకున్నది సాధించగలుగుతారని అన్నారు.

మహిళలు రాజకీయాల్లోకి రావాలి

• బాదావత్ కళావతి ఉత్తం, మాజీ ఎంపీటీసీ నాగల్‌కొండ

నవతెలంగాణ-నార్నూర్



మహిళలు నేడు రాజకీయాల్లో వచ్చి సేవ చేయాలి. చదువుతోనే అన్ని సమస్యలకు పరిష్కారం దిశగా ముందుకు సాగాలి. అప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుంది. మహిళలు నేడు సాధిస్తున్న విజయాలను చూసి ఒకరి నుంచి ఒక్కరూ స్ఫూర్తి పొందాలి. ఐదేండ్లలో గ్రామాన్ని ఎమ్మెల్యేల సహకారంతో అభివృద్ధి చేశాను. గ్రామంలో ఒక కోటి రూపాయలతో సీసీ రోడ్లు, సేవాలాల్ ఆలయ నిర్మాణం, కమిటీ హాల్ నిర్మాణానికి రూ.50లక్షలతో పనులు చేపట్టాం. అదేవిధంగా నాగల్ కొండ నుంచి నార్నూర్, మాన్కాపూర్ రోడ్డు నిర్మాణానికి రూ.4కోట్లు మంజూరుకు కృషి చేశాం. గ్రామ ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా

సమాజానికి మహిళ వెన్నుముక

• డా.ఇఫాత్, మెడికల్ ఆఫీసర్, హస్నాపూర్

నవతెలంగాణ-ఉట్నూర్



సమాజానికి మహిళలు వెన్నుముక అని వారి స్వరం, బలం, కలలు ఎంతో ముఖ్యమైనవని హస్నాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇఫాత్ అంటున్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఆమె నవతెలంగాణతో అనుభవాలను పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల ధైర్యం, జ్ఞానం, విజయాలను జరుపుకోవాలని, కలలను సాధించడానికి, అడ్డంకులను ఛేదించుకోవడానికి జీవితంలోని ప్రతి రంగంలో ప్రకాశించడానికి అంతర్గత బలాన్ని గుర్తించాలి. ప్రతి స్త్రీ గౌరవించబడే, ఉన్నతీకరించబడే సమాన అవకాశాలు ఇవ్వబడే ప్రపంచాన్ని సృష్టించాలి. మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

విద్యతోనే మహిళలకు స్వశక్తి

• మర్సుకోల గంగామణి, వికాసం స్పెషల్ స్కూల్

నవతెలంగాణ-ఉట్నూర్



విద్యతోనే మహిళలకు స్వశక్తి సాధ్యమవుతుంది. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా వికాసం స్పెషల్ స్కూల్ ఉపాధ్యాయురాలు మర్సుకోల గంగామణి నవతెలంగాణతో మాట్లాడారు. మహిళలు స్వశక్తితో ఉంటేనే భవిష్యత్తులో ధైర్యంగా ఉంటారు. మానసికంగా ధృఢంగా ఉంటారు. మహిళలు ఏ రంగంలోనైనా రాణించాలంటే విద్య చాలా ముఖ్యమన్న విషయాన్ని గ్రహించాలి. మహిళా విద్యవంతురాలైతే కుటుంబం, సమాజం అభివృద్ధి పతంలో ఉంటుంది. 2015లో ప్రారంభమైన వికాసం ప్రత్యేక పాఠశాల రాష్ట్రంలోనే ఇలాంటి పాఠశాలలో ఉద్యోగం రావడం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు విద్యాబోధన చేయడం చాలా ఆనందంగా భావిస్తున్నాం.